పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 179 | సోమవారం 13-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# తండ్రిని ఏడిపించొద్దు

**కవిత పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం.. వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావు**

**గతంలో తప్పులు చేశాం.. సరిదిద్దుకుంటాం.. కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తాం**

**2027లో పాదయాత్ర చేపడతా.. మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు**

**మంచిర్యాల, ఏప్రిల్ 12 మీడియా టుడే**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవిత కొత్త పార్టీ పెట్టే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలిసారి స్పందించారు. రాజకీయ పార్టీని ఎవరైనా పెట్టవచ్చునని, అయితే పదవుల కోసం, వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావన్నారు. పిల్లలు తండ్రిని సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు గానీ.. ఏడిపించవద్దని వ్యాఖ్యానించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత కొత్త పార్టీ పెడుతున్న అంశంపై స్పందిస్తూ.. అది ఆమె వ్యక్తిగతమన్నారు. "ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలైనా రావచ్చు. కానీ, ప్రజలు ఓట్లు వేయాలి కదా! వ్యక్తిగత బాధలు చూపిస్తే ప్రజలు నమ్మరు కదా! ఒకరిద్దరు వ్యక్తులు జైలుకు వెళ్లొచ్చి ముఖ్యమంత్రులు అయినంత మాత్రాన.. మళ్లీ అలా జరుగుతుందని అనుకోవడం పొరపాటు. జైలుకెళ్తే సీఎం అవుతారనుకోవడం భ్రమ" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ రాష్ట్రాన్ని చరిత్రలో నిలిచిపోయేలా పాలించారని, వారి స్ఫూర్తితో తాము ముందుకెళతామని చెప్పారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత పార్టీ రాజకీయంగా నష్టపోయిందన్నారు. బీఆర్ఎస్ పేరును తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలంటూ ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై తుది నిర్ణయం కేసీఆర్‌దేనన్నారు. అయితే టీఆర్ఎస్ అనే పేరు ప్రస్తుతం ఖాళీగా ఉందని, ఎవరైనా దానిని పెట్టుకోవచ్చని కవిత ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, తమ కుటుంబంలో ఎలాంటి పదవుల గొడవలు లేవని కేటీఆర్ అన్నారు. గతంలో తాము చిన్న చిన్న తప్పులు చేశామని, ఆ లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. టీడీపీలో నాయకులు నేరుగా కార్యకర్తలతో మమేకమవుతారని, బీఆర్ఎస్‌లో అది లోపించడం వల్లే ఓడిపోయామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు చేశామని, ఇకపై కార్యకర్తలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ.. వారికి తాము కూడా పూర్తిగా న్యాయం చేయలేకపోయి ఉండవచ్చునని, అన్నీ చేశామని కూడా తాము చెప్పడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై తాను 2027లో పాదయాత్ర చేపడతానని కేటీఆర్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో పార్టీకి, ప్రజలకు మధ్య దూరం పెరిగిందని, దానిని తగ్గించేందుకు అన్నివిధాలా ప్రయత్నిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని లోపాలను కేసీఆర్ బహిరంగంగానే అంగీకరించారని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవడంలో తాము విఫలమయ్యామన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి లక్షలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాల్లో ఉన్నప్పటికీ, వారి ప్రయోజనాల కోసం సరైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాలేకపోయామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కొన్ని రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో ఇలాంటి లోపాలు తలెత్తాయన్నారు.



**రాష్ట్రంలో దోచుకో.. దాచుకో పథకం!**

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దోచుకో.. దాచుకో పథకం మాత్రమే నడుస్తోందని కేటీఆర్ అన్నారు. అందుకే ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడే దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం మంచిర్యాలలో బీఆర్ఎస్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్‌రెడ్డి కనుసన్నల్లో కాంట్రాక్టులు ఇస్తున్నారని ఆరోపించారు. టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను అడ్డం పెట్టుకొని సృజన్‌రెడ్డి రూ.వేల కోట్లు సంపాదిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము ఇచ్చిన 16వేల వారసత్వ ఉద్యోగాలపై కాంగ్రెస్ ఏసీబీ విచారణ జరుపుతామంటోందని, ముందుగా సీఎం బావమరిది మీద ఎంక్వైరీలు వేయాలని డిమాండ్ చేశారు.

**డీలిమిటేషన్‌కు అభ్యంతరాలుండవు: కేటీఆర్**

డీలిమిటేషన్ వల్ల రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు పెరుగుతాయని, దీంతో బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. ప్రస్తుతం ఉన్న నిష్పత్తి ప్రకారం డీలిమిటేషన్ చేపడితే ఎవరికీ అభ్యంతరాలు ఉండవన్నారు. పార్లమెంటులో ప్రస్తుతం ఎంపీ స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం వాటా ఉందని, ఇకపైనా ఈ శాతం తగ్గకుండా డీలిమిటేషన్ చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీజేపీతో కలిసి పోటీ చేయబోమని, బీఆర్ఎస్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. పొత్తులు తమకు కలిసిరావన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చగలిగితే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

## 50 శాతం సీట్ల పెంపునకు.. దక్షిణాదిలో 40 శాతం మద్దతు!

**పార్టీల మద్దతు కూడగడుతున్న కేంద్ర పెద్దలు**

**వ్యతిరేక పార్టీలకు చెక్ పెట్టనున్న మోదీ**

**మహిళా బిల్లుతోపాటే పార్లమెంటు ముందుకు**

**తెలంగాణలో జమిలి, మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు ఒకేసారి అమలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 12 మీడియా టుడే**

లోక్‌సభ సీట్లను రాష్ట్రాల వారీగా 50 శాతం పెంచే ప్రతిపాదనను పార్లమెంటులో నెగ్గించుకునేందుకు మోదీ సర్కారు తగిన మద్దతు కూడగడుతోంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీసుకొస్తున్న చట్ట సవరణ బిల్లుపై చర్చలో భాగంగానే సీట్ల పెంపు అంశంపై కూడా చర్చ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించేందుకు ఈ నెల 16 నుంచి 18 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తమ పార్టీ ఎంపీలకు బీజేపీ విప్ జారీ చేసింది. పార్టీ ఎంపీలందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొంది. ఎన్డీయేలోని ఇతర భాగస్వామ్య పక్షాలు కూడా విప్ జారీ చేయనున్నాయి. అయితే సీట్ల పెంపు బిల్లు.. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లులో భాగంగా వస్తుందా? లేక ప్రత్యేకంగా బిల్లు పెడతారా? అన్నదానిపై స్పష్టత లేదు. కానీ, ఈ ప్రత్యేక సమావేశాల్లో నిర్ణయం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, 50 శాతం సీట్ల పెంపు ఫార్ములాకు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలన్నీ మద్దతు పలకనున్నాయి. అయితే ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఇందుకు సానుకూలంగా ఉన్న కొన్ని పార్టీల మద్దతును, రెండు కూటములకు చెందని పార్టీల మద్దతును కూడా కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తద్వారా ఈ ఫార్ములాను వ్యతిరేకించే పార్టీలకు చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే 50 శాతం సీట్ల ఫార్ములాతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఇతర ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లనుందంటూ.. దీనిని వ్యతిరేకిస్తున్న పార్టీలు వాదిస్తున్న నేపథ్యంలో.. బీజేపీ ప్రయత్నాలకు దక్షిణాది నుంచి ఏ మేరకు మద్దతు లభిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 25 ఎంపీ సీట్లు ఉండగా.. ఇందులో టీడీపీ నేతృత్వంలోని కూటమికి 21, వైసీపీకి 4 సీట్లు ఉన్నాయి.

## నేటితో ముగియనున్న డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ

**శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 12 మీడియా టుడే**



మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసులో నిందితులైన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి కస్టడీ గడువు సోమవారం ముగియనుంది. దీంతో వారిని పోలీసులు సోమవారం మరోసారి కోర్టులో హాజరుపరచనున్నారు. నిందితులను ఇప్పటికే నాలుగు సార్లు కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు పలు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది. మరో ఐదురోజుల కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వారు చెప్పారు. మరోవైపు రోహిత్‌రెడ్డి బెయిల్ కోసం సోమవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు. నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తుందా? లేదా మరోసారి కస్టడీకి తరలిస్తుందా అనేది సోమవారం తేలనుంది.

## మహిళా రిజర్వేషన్ల అమలులో భాగస్వాములు కండి

**భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకుందాం**

**పార్లమెంటులోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ ప్రధాని మోదీ లేఖ**

**2023లోనే ఆ చట్టం.. 30 నెలల తర్వాత గుర్తొచ్చిందా?**

**నియోజకవర్గాల పునర్విభజన, ఇతర వివరాలపై స్పష్టత లేకుండా.. ఈ చట్టంపై అర్థవంతమైన చర్చ అసాధ్యం**

**డీలిమిటేషన్‌పై చర్చకు ఏప్రిల్ 29 తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయండి.. మోదీకి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే లేఖ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 మీడియా టుడే**

మహిళా రిజర్వేషన్ల అమలు కోసం చట్ట సవరణను ఆమోదించే చరిత్రాత్మక ఘట్టంలో.. అందరూ ఏకతాటిపైకి వచ్చి భాగస్వాములు కావాలని పార్లమెంటు ఉభయసభల్లోని అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, ఇది మన మహిళా లోకం పట్ల, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకునే సమయమని అన్నారు. నారీ శక్తిని, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిజం చేస్తూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణను ఏకతాటిపైకి వచ్చి ఆమోదిస్తారని తాను నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ చట్టం) అమలుపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఉభయసభలలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ లేఖ రాశారు. ఈ ప్రత్యేక సమావేశాలు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రధాని తన లేఖలో ఆకాంక్షించారు. "అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం. అంతరిక్షం నుంచి క్రీడల వరకూ, సాయుధ దళాల నుంచి స్టార్టప్‌ల వరకూ ప్రతి రంగంలో దేశ ఆడబిడ్డలు తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు రాజకీయాల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాల్సిన సమయం వచ్చింది. 2029 లోక్‌సభ, శాసనసభల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త శక్తిని నింపుతుంది. పాలనలో మహిళల ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు. 2023లో పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా మహిళా రిజర్వేషన్ల చట్టానికి మద్దతు తెలపడం ఒక చిరస్మరణీయ ఘట్టమని గుర్తుచేశారు. మహిళా కోటా అమలుపై గత కొంతకాలంగా రాజ్యాంగ నిపుణులతో, వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరపగా.. ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలనే విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. మహిళా రి జర్వేషన్ చట్టాన్ని దాని అసలు స్ఫూర్తితో అమలు చేసే సమయం ఆసన్నమైందని స్పష్టంచేశారు. ఇందుకు సహకరించే పార్లమెంటు సభ్యులు ఈ చరిత్రాత్మక ప్రయత్నంలో భాగమైనందుకు ఎల్లప్పుడూ గర్వపడతారని, ఈ అవకాశాన్ని జారిపోనివ్వకూడదని ప్రధాని సూచించారు.

**ఇన్నాళ్లూ నిద్ర పోయారా?: ఖర్గే**

మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "2023లోనే మహిళా కోటా చట్టం చేసినా 30 నెలల పాటు నిద్రపోయి, ఇప్పుడు ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం హడావుడి చేస్తున్నారా?" అంటూ మోదీకి రాసిన లేఖలో సూటిగా ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల చట్టసవరణతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు పై అందరిలోనూ ఏకాభిప్రాయం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొనడాన్ని ఖర్గే తప్పుబట్టారు. 2023 సెప్టెంబరులో బిల్లు పాసైనప్పుడే.. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ తరపున తాను డిమాండ్ చేశానని, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు విపక్షాల్ని సంప్రదించకుండానే ఈ ప్రత్యేక సమావేశాలకు పిలిచారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై వివరాలు వెల్లడించకుండానే కేంద్రం తమ సహకారాన్ని కోరుతోందని, పునర్విభజన వివరాలు, ఇతర అంశాలపై స్పష్టత లేకుండా ఈ చట్టంపై పార్లమెంటు సమావేశాలలో అర్థవంతమైన చర్చ అసాధ్యమని ఖర్గే తేల్చిచెప్పారు.

రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరిపామని ప్రధాని మోదీ చెప్పడం అసత్యమని విమర్శించారు. కేవలం రాజకీయ మైలేజీ కోసమే మోదీ సర్కారు తొందరపడుతోందని ఆయన ఆరోపించారు. కాగా, మోదీ ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణను అటకెక్కించాలని చూస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశాన్ని తప్పుదోవ పట్టించే ఎజెండాతో మహిళా రిజర్వేషన్ బిల్లును సవరించాలని ప్రధాని మోదీ భావిస్తున్నారని, ఇది భారీ వంచనేనని ఆదివారం 'ఎక్స్'లో ఆయన ధ్వజమెత్తారు.

## రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరు

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'అరైవ్ అలైవ్'**

**ప్రజలకు మరింత చేరువగా పోలీస్ వ్యవస్థ: డీజీపీ**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 12: మీడియా టుడే**




రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. అర్బన్ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులు ఉండవచ్చేమో కానీ, సాయుధ నక్సలైట్లు మాత్రం లేరని స్పష్టం చేశారు. మావోయిస్టు గణపతి ఎప్పుడు లొంగిపోతారనే విషయమై తమకు సమాచారం లేదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పోలీస్ గృహ సముదాయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం రామగుండం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. గతంలో రవాణా శాఖ మాత్రమే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేదని, ఈసారి ప్రభుత్వంలోని అన్ని శాఖలు భాగస్వాములు అవుతాయన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో నిర్మించిన పోల?సస్టేషన్‌ను డీజీపీ ప్రారంభించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన లైబ్రరీని ప్రారంభించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

## 'క్లీన్ ఎనర్జీ'లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**సర్క్యులర్ ఎకానమీతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**

**రూ.700 కోట్లతో నర్మెట్టలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్ట్**

**1400 మందికి ఉపాధి కల్పన**

**భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఏప్రిల్ 12: మీడియా టుడే**

క్లీన్ ఎనర్జీలో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపేలా ప్రత్యేక కార్యాచరణతో కృషి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించడం ద్వారా పారిశ్రామిక వృద్ధిని, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మెట్టలో 'జునో జౌల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో రూ.700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్రాజెక్ట్‌కు ఆదివారం నిర్వహించిన భూమి పూజకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇప్పటికీ మన దేశం సుమారు 90 శాతం ముడి చమురును, 60 శాతం ఎల్పీజీని విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలంటే "క్లీన్ ఎనర్జీ"నే కీలకమన్నారు. అందుకు.. గ్రామాలు ఇంధన కేంద్రాలుగా మారాలని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చ్టసలా పరిశ్రమలను గ్రామాలకు విస్తరిస్తున్నామన్నారు. నర్మెట్టలో ప్రారంభించబోయే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇక్కడి రైతులు దేశానికి ఇంధనాన్ని అందించే 'శక్తిదాతలు'గానూ చరిత్ర సృష్టిస్తారన్నారు. మూడు దశల్లో క్లస్టర్ పద్ధతిలో నిర్మించబోయే 10 సీబీజీ ప్లాంట్ల(సామర్థ్యం 100 టన్స్ పర్ డే)లో వరి గడ్డి, ఆవు పేడ, కోళ్ల వ్యర్థాలతో బయో ఫ్యూయల్ గ్యాస్ ఉత్పత్తి చేస్తారన్నారు. ఇక్కడ సుమారు 1400 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని, ఇందులో 30 శాతం మంది మహిళలే ఉంటారన్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన కోసమే ముందుచూపుతో ఈ ప్రాంతంలో భూములు సేకరించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రావడం వల్లే ఇక్కడ అభివృద్ధి మొదలైందన్నారు. మొన్న రూ.300 కోట్లతో ఆయిల్ ఫ్యాక్టరీ వచ్చినా, ఇప్పుడు బయోగ్యాస్ ప్లాంట్ వచ్చినా రెండింటికీ లింక్ కాళేశ్వరం ప్రాజెక్టే అన్నారు. కాగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. శంకుస్థాపన అనంతరం జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ కార్యకర్తలకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఎలా అనుమతించారని వారు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం అందరినీ అనుమతించడంతో గొడవ సద్దుమణిగింది. శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సంతోష్ బాగ్రోడియా, ఎంపీలు భువనేశ్వరి కలిత, ప్రేమ్ చందర్, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, రాయపాటి సాంబశివరావు, జునో జౌల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో రాయపాటి నాగశరత్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించిన

# మైనార్టీ గురుకుల కళాశాల గర్ల్స్ రాపర్తి నగర్- 1. ఖమ్మం




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఆదివారం విడుదలైన 2025-2026 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు .ఎంపీసీ గ్రూపునందు1000 మార్కులకు గాను ఎస్ కె .సన్నీ, ఫర్జీన్ ఫిర్దోజ్ 985 మార్కులతో,బైపీసీలో కుసుమ 974, గ్రీష్మ 973 మార్కులతో మరియు ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు 470కు గాను రూప , రఫీక 466 మార్కులు మరియు బైపీసీ నందు 440 మార్కుల గాను అఫ్రోజ్ సన 435 , వర్షిత 424 ,కీర్తి ,ఆఫ్రిన్ 423 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 27 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మరియు మొదటి సంవత్సరంలో 43 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలోఅత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఖమ్మం ఆర్ ఎల్ ఎస్ ఎం .జె .అరుణ కుమారి , కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల, అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం

**-రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు కైవసం**

**-యాజమాన్యం నారాయణ జూనియర్ కాలేజ్ ఖమ్మం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ నారాయణ జూనియర్ కళాశాల అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానాన్ని (స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ) కైవసం చేసుకొని, జిల్లా కీర్తి పతాకాన్ని రాష్ట్రవ్యాప్తంగారెపరెపలాడించిందివిజయ విశేషాలు: తాజాగా విడుదలైన ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ మేధోశక్తితో ప్రతిభను చాటారు.జూనియర్ ఎంపీసీ (జూనియర్ . ఎంపీసీ ): 1.కె. సాయి గౌతమ్ (469/470) - 26431094302.ఎ. శ్రీ హర్షిత్ భరద్వాజ్ (468/470) - 26431061133.జాషిన్ సెలెనాడానికా (468/470) - 26431059304.వి. భువన శ్రీ (468/470) - 26431044205. ఎస్. లహరి (468/470) - 26431017336.ఎన్. లక్ష్మి శ్రీజ (468/470) - 26431083517.బి. లోహిత్ (467/470) - 26431014218.టి. గౌతమి (467/470)9.సిహెచ్. రితిక (467/470) 10.ఐ. జోషిక (467/470) - 264310940111.ఎన్. దీప్తి (467/470) - 264310801212.కె. జుంటి హనీ (467/470) -- 2643101992 జూనియర్ బై .పి .సి 1.పి. సాధన (436/440) - 26431010342.బి. ఊర్విష (435/440) - 26431112433.బి. హారిక (434/440)- 26431040584.కె. రుతిక హాసిని (433/440) - 2643110455


**సీనియర్ ఎంపీసీ :**
1.పాటి వర్షిత్ (994/1000) - 2643201240అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం ద్వారా కళాశాల తన విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది.కళాశాల డీన్ లక్ష్మయ్య చౌదరి మరియు ప్రిన్సిపాల్స్ నాగేశ్వరావు , రాంబ్రహ్మాచారి , పవన్ ,మరియు అధ్యాపక బృందం: మాట్లాడుతూ-"మా విద్యార్థులు సాధించిన ఈ అసాధారణ విజయం మాకెంతో గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన అభ్యాసం, నిరంతర పర్యవేక్షణ, మరియు మా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అందించిన నాణ్యమైన బోధన వల్లే ఈ ఘనత సాధ్యమైంది. విద్యార్థుల కఠిన శ్రమకు తల్లిదండ్రుల సహకారం తోడవ్వడం అభినందనీయం."భవిష్యత్ లక్ష్యాలు: కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో (జెఇఇ , నీట్ ) కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాజమాన్యం స్పష్టం చేసింది.ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు తోడ్పాటు అందించిన అధ్యాపక సిబ్బందిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేసింది.

# సీఎస్ఈలో ఫాతిమాకు పీహెచ్ డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 12 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి సయ్యదా ఇమ్రానా ఫాతిమా ఖవాజా జకియుల్లా ఖ్వాద్రి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సురక్షిత చిత్ర స్టెగానోగ్రఫీ కోసం ఒక ఉత్పాదక ప్రతికూల నెట్ వర్క్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వినూత్న డీప్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షిత డేటా ప్రసారాన్ని మెరుగుపరచడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. ప్రస్తుత స్టెగానోగ్రాఫిక్ పద్ధతులలోని కీలక పరిమితులను పరిష్కరిస్తూ, శిక్షణ స్థిరత్వాన్ని పెంచే, ఎంబెడింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే, దాగి ఉన్న సమాచారాన్ని విశ్వసనీయంగా వెలికితీసేలా చూసే పటిష్టమైన +ూచీ-ఆధారిత ఫ్రేమ్ వర్కుల శ్రేణిని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుందని వివరించారు. గేమ్ థియరీ, డీప్ కన్వల్యూషనల్ నెట్ వర్కులు, సైకిల్ కన్సిస్టెన్సీ లెర్నింగ్, ఆప్టిమైజేషన్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పరిశోధన ఇమేజ్ స్టెగానోగ్రఫీ సిస్టమ్ ల భద్రతను, గుర్తించలేనితనాన్ని, ప్రతికూల దాడులు, డేటా నష్టానికి వ్యతిరేకంగా వాటి స్థితిస్థాపకతను గణనీయంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన దృశ్య నాణ్యత, గుర్తింపును నిరోధించే పటిష్టత, సురక్షితమైన డేటా పునరుద్ధరణ వంటివి ఈ పరిశోధన ఫలితాలలో కనబడుతున్నాయన్నారు. ఇవి మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు దోహదపడతాయని తెలిపారు. డాక్టర్ సయ్యదా ఇమ్రానా ఫాతిమా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా బండారి నిహారిక ఓణీల వేడుకలో తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీను



**ఖమ్మం ఏప్రిల్ 12 (మీడియా టుడే)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ వాస్తవ్యులు బండారి వీరభద్రం, ఇందు లోకుమార్తె నిహారిక ఓణీల వేడుకలో తెలంగాణ ఉద్యమకారులు దాసరి శ్రీను పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ నిహారిక భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దాసరి శ్రీను చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ డాక్టర్ బండారి వీరబాబు, నామవరపు నాగేశ్వరరావు డైరెక్టర్ మైన్స్ అండ్ లేబర్ ఎంప్లాయిమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, జిల్లా శంకర్ ఎలక్ట్రికల్ ఏఈ, అడపాల అశోక్ కానిస్టేబుల్, ఖమ్మం పాత్రికేయులు పాగ యోనా, నామవరపు కోటేశ్వరరావు, గుద్దటి బాబు, వెంకయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

## శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 12 :**
మానవసేవయే మాధవసేవ అని, వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పటాన్ చెరు బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మార్కెట్ రోడ్డులో మురళి కిరాణా యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, రాజు, రామ్మోహన్ మల్లేష్, అజ్మత్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో వెలాసిటి కళా శాల ప్రభంజనం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రకటించిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వెలాసిటి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు స్టేట్ ర్యాంకు మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ బి .3-996/1000, పి .6 -994/1000, ఎస్ కె 992/1000, ఏ .2-991/1000, ఏ .-990/1000, టి .25-984/1000. సీనియర్ ఇంటర్ బై .పి .సి గ్రూపులో వి .చాందిని-910/1000, సీనియర్ ఇంటర్ సి .ఈ .సి గ్రూపులో ఆర్ . శిరీష-956/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మార్క్ బి .నాగ పావని-467/470, ఎన్ . తేజస్ వర్మ-465/470, పి .-463/470,ఎండీ .-461/470 . బై .పి .సి ? 440 మార్కులకు గాను ఎస్ . జెస్సికా 420/440 సాధించారు. సీఇసీ గ్రూపు నందు 500 మార్కులకు గాను ఎన్ లయ, 483 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అకాడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్, సెక్రటరీ ఑ కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్స్, సీనియర్ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అభినందించారు.

## దివంగత సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పీ ఆర్టి యు వ్యవస్థాపక సభ్యుడు సామినేని హిమవంతరావు ఖమ్మం జిల్లాలో తనదైన ముద్ర వేశారు ఉపాధ్యాయుడు గా క్రమశిక్షణకు మారు పేరుతో నిబద్ధత నిజాయితీగా నిలిచారుఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బాటలు వేశారుతెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పని చేసిన నిజాయితీ గల నాయకుడు ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా రైతాంగానికి అండగా నిలిచారు.సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ చేయడం ఎంతో గౌరవంగా ఉంది.

## జాషువా సాహిత్య వేదిక ఖమ్మం వారి ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సందర్భంగా మొలాటు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని న్యూ విజన్ కాలేజీ నందుఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా టిజిఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గట్టి గుండె వెంకయ్య జాషువా సాహితి వేదిక అధ్యక్షులు డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు మువ్వా శ్రీనివాస్ కవి రచయిత గాయకులు హెచ్ఎం కన్నెగంటి వెంకటయ్య, మధిర సాంఘిక సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కవి రచయిత అయినాల సైదులు చర్ల ప్రిన్సిపాల్ నరేంద్ర మైనారిటీ గురుకుల రాష్ట్ర బాధ్యులు దామోదర్. ఐఓబి బ్యాంకు మేనేజర్ గుండెపాక నరసయ్య తదితరులు కవి రచయిత అయిన కూకట్ల తిరుపతి ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఈ నెల 19న ఖమ్మం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ సమావేశం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**





ఈ నెల ఏప్రియల్ 19వ తారీకు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు మమత హాస్పిటల్ గ్రౌండ్ నందు,ఖమ్మం నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ మిని ప్లినరి సమావేశం విజయవంతం చేయట కోరకు పువ్వాడ అజయ్ కుమార్ వారి క్యాంప్ ఆఫీస్ నందు 1 టౌన్ ఏరియా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.మిని ప్లినరి సమవేశం విజయవంతం చేయాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ ,డిప్యూటి ప్లోర్ లీడర్ ఎస్ కె.మాగ్బుల్ , మాజీ ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఖమర్ సమావేశంలో కోరారు.ఇదే రోజు పువ్యాడ అజయ్ కుమార్ పుట్టిన రోజు కాబట్టి ఈ సమావేశంలో అజయ్ వారి జన్మదిన వేడుకలను ఘనంగా జర పుకొందాం అని తెలిపినారు. ఈ సమవేశం లో 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీనా ,బి ఆర్ ఎస్ పార్టీ నగర మైనార్టి ప్రచార కార్యదర్శి షేక్ షకినా పాల్గొన్నారు.

# మహిళల భద్రత ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి




**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 12 :**
పటాన్ చెరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో మహిళల ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. మహిళల భద్రత, ఆత్మవిశ్వాసం పెంపు లక్ష్యంగా నిర్వహించిన ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో పలు అద్భుతమైన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కేరళ నుండి వచ్చిన ఆగస్త్యం టీం కలరిపయట్టు ప్రదర్శన, హైదరాబాద్ నిత్య చైతన్య టీం కలరి ప్రదర్శన, కరాటే రమేష్ టీం నంచాక్ ప్రదర్శన, అలాగే హైదరాబాద్ రెజ్లింగ్ టీం కుస్తీ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆత్మరక్షణపై అవగాహన పెరిగి, భద్రతపై స్ఫూర్తి కలిగించడంలో కీలక పాత్ర పోషించింది. "హ్తీశీఅస్త్ర ఔశీఎవఅ దీబఅశ్రీఀ ఝఖటవతీ ూశీఏఱవ్ఱవం" మరియు "శీబతీ ఝఖటవ్ఎ అం "శీబతీ హ్తీవఅస్త్రీష్ట" అనే సందేశాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కళాకారులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో అంబేద్కర్ జయంతి సభ పోస్టర్ విడుదల

**- ఏప్రిల్ 14న సాయంత్రం 4 గంటలకు సభ**

**- విస్తృతంగా హాజరుకావాలని పిలుపు**



**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సభను ఈ నెల 14వ తేదీన ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను పార్టీ నాయకులు విడుదల చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలో సాయంత్రం 4:00 గంటలకు జరగనున్న ఈ సభకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బహుజన మేధావులు, నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జోన్ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ కోరారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సభ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు మింద్రాల నర్సింగ్ రావు, ఎస్కే వాలి, స్వర్ణ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డ వద్ద సీసీ రోడ్డు పనులు వేగవంతం చేయాలి

**లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం నాటికి పూర్తి చేయాలని ఆదేశం**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**
బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సూచించారు. బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి బ్యాంకు కాలనీ పార్క్ వరకు రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం జిహెచ్ఎంసి అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కళ్యాణోత్సవం నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలనీల నుండి ఉప్పల్ చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, గోవు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బాలు, శ్యామ్, బంటి గౌడ్, చిన్న, మైసలు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

**-హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి.**

**-హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం.**

**-సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ**

**- ప్రజారోగ్య రంగంలో మైలురాయి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిమాట్లాడు తూ సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే "జిల్లా ఫస్ట్"గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి. హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14–15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. "నివారణ చికిత్స కంటే మిన్న" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# ఎర్రకుంట స్మశాన వాటిక కమిటీకి ఘన సన్మానం

**- నూతన సభ్యులకు శాలువాలతో సత్కారం**

**- అభివృద్ధికి రూ.3 కోట్ల నిధుల హామీ - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్**




**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి)**
ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీ సభ్యులను బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎన్నికైన కమిటీ సభ్యులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కార్తీక్, కోశాధికారిగా కొమ్మగాళ్ల కౌశిక్ ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు సాయిజెన్ శేఖర్ శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. స్మశాన వాటికను వైకుంఠధామంగా అభివృద్ధి చేసేందుకు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే రూ.1 కోట్ల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణం, లోపల సిమెంట్ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు పూర్తి చేసినట్లు వివరించారు. అదనంగా మరో రూ.50 లక్షలతో స్నానాల గదులు, ఆధునిక బర్నింగ్ ప్లాట్‌ఫారం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే స్మశాన వాటికను అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందెల మనోజ్, సందీప్, బొడ్డు శివ, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లోనూరు శాతం ఫలితాలు

**మండల టాపర్స్ గా నిలిచిన నడిగూడెం గురుకుల బాలికలు**

**బాలికలను అభినందించిన ప్రిన్సిపాల్, లెక్చరర్లు**





**నడిగూడెం, ఏప్రిల్ 12 (మీడియా టుడే):-**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 38 మంది పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో 39 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 39 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని ఎస్. వినీల 1000 మార్కుల గాను 979 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్గా నిలిచారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎ. కీర్తన 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచారు. ఎం. సంధ్య 973 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ బాలిక ఎం. వైష్ణవి 960 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి .లాస్య 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టీ. సిరి 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో ఎం. కీర్తన 440 మార్కులకు 435 మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. ఎన్. ఇందు 434 మార్కులు, మరో బాలిక పి. శ్రీజ 434 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. గత విద్యా సంవత్సరంలో కూడా నడిగూడెం గురుకుల బాలికలు ఇంటర్మీడియట్లో నూరు శాతం ఫలితాలు సాధించి తిరిగి ఈ సంవత్సరం కూడా నూరు శాతం ఫలితాలను పొంది మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. టాపర్లుగా నిలిచిన బాలికలను, మంచి మార్కులు సాధించిన బాలికలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, లెక్చరర్లు, ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గురుకుల కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. లెక్చరర్లు అహర్నిశలు శ్రమించి మంచి విద్యాబోధన చేసి విద్యార్థులంతా ఉత్తీర్ణులు అయ్యేందుకు, మండల టాపర్లుగా నిలిచేందుకు కృషిచేసిన లెక్చరర్లను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు. నూరు శాతం ఫలితాలు సాధించడం పట్ల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ అధికారి విద్యా రాణి ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ని అభినందించారు.

# బీజేపీ ఉప్పల్ డివిజన్‌లో 'చలో బస్తీబాట' ప్రారంభం

**శంఖారావంతో కార్యక్రమానికి శ్రీకారం - గాంధీనగర్‌లో ప్రజలతో మమేకం**

**బీజేపీ ఉప్పల్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర**




**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో 'చలో బస్తీబాట' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో బీజేపీ ఉప్పల్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర, పార్టీ సీనియర్ నాయకుడు బలవంత చారికి శంఖం అందజేసి కార్యక్రమానికి శంఖారావం చేశారు. డివిజన్‌లో తొలిసారిగా చేపట్టిన ఈ బస్తీబాట కార్యక్రమాన్ని బలవంత చారి శంఖారావంతో ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్‌లో బస్తీబాట కార్యక్రమం నిర్వహించి, స్థానిక నివాసులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సదుపాయాలను తెలుసుకుని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో షామీర్పేట్ ధర్మరెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్, నామా శ్రవణ్, ఆకుల రిషికేష్, మద్దెల పద్మ, ఆడెపు రమేష్, అనంతు అచ్యుతరావు, యువ నాయకులు వెంకట్ సాయి ముదిరాజ్, నవీన్ రాజా, అరుణ్, రవితేజ, అభిరామ్, రాజేందర్, మహేష్, సతీష్, ధన కృష్ణస్వామి, అనిల్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా ఉప్పల్‌లో ట్రాఫిక్ డైవర్షన్లు

**ఏప్రిల్-మే నెలల్లో మ్యాచ్‌లు - 13న భారీ రద్దీ అవకాశం, ప్రజలకు ముందస్తు సూచనలు**

**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**

భారత ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)--2026 క్రికెట్ మ్యాచ్‌లు ఈ నెల 5, 13, 18, 21 ఏప్రిల్ మరియు మే 3, 6, 22 తేదీలలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించబడనున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రత్యేకంగా ఏప్రిల్ 13న జరిగే మ్యాచ్ (ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్) సందర్భంగా ప్రేక్షకుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున మధ్యాహ్నం 12:00 గంటల నుండి రాత్రి 12:00 గంటల వరకు నాగోల్ నుండి హబ్సిగూడ (ఉప్పల్ జంక్షన్ మార్గం) మరియు బోడుప్పల్ నుండి అంబర్‌పేట్ (ఉప్పల్ జంక్షన్, రామంతాపూర్ మార్గం) వరకు ట్రాఫిక్ రద్దీ ఉండనుంది. ప్రజలు వీలైనంతవరకు ఈ మార్గాలను నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. డైవర్షన్‌లలో భాగంగా లారీలు, డంపర్లు, ట్రక్కులు, టిప్పర్లు, ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు, జేసీబీలు, ప్రైవేట్ బస్సులు వంటి హెవీ వాహనాలను వివిధ మార్గాలకు మళ్లించనున్నారు. ఘట్‌కేసర్ నుండి ఉప్పల్ వైపు వచ్చే వాహనాలను నాగోల్--ఎల్‌బీ నగర్ వైపు మళ్లిస్తారు. ఎల్‌బీ నగర్ నుండి వచ్చే వాహనాలను నాగోల్, బోడుప్పల్, చెంగిచెర్ల మార్గాల ద్వారా మళ్లించనున్నారు. తార్నాక, రామంతాపూర్ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను నాచారం, ఎన్ఎఫ్‌సీ రోటరీ, చెర్లపల్లి మార్గాలకు దారి మళ్లిస్తారు. వరంగల్ నుండి హైదరాబాద్‌కు వచ్చే వాహనాలు ఔటర్ రింగ్ రోడ్ మార్గాన్ని వినియోగించాలని సూచించారు. ప్రేక్షకుల కోసం స్టేడియం బయట నాలుగు పార్కింగ్ ప్రదేశాలు, స్టేడియం లోపల ఒక ప్రత్యేక పార్కింగ్ (వీవీఐపీ/వీఐపీ వారికి మాత్రమే) ఏర్పాటు చేశారు. ఉప్పల్ ఎక్స్ రోడ్స్ నుండి హబ్సిగూడ వైపు పెంగ్విన్, టీజీఐఏఎల్ఏ ప్రాంతాల్లో, రామంతాపూర్ వైపు డీఎస్ఎల్ ఓపెన్ ప్రదేశం, మోడర్న్ బేకరీ వద్ద పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రజలు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని, వీలైనంతవరకు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి ట్రాఫిక్-- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రజల సహకారం కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ అగ్రస్థానం

**1వ, 2వ సంవత్సరం జనరల్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానం - మొత్తం 79.73% ఉత్తీర్ణత - బాలికలే ముందంజ**





**మేడ్చల్ జిల్లా,మీడియా టుడే ప్రతినిధి(ఏప్రిల్ 12) :**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఆదివారం విడుదలైన ఫలితాల్లో 1వ సంవత్సరం, 2వ సంవత్సరం జనరల్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఫస్ట్ ఇయర్‌లో 77.31 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండ్ ఇయర్ జనరల్‌లో 82.73 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా రెండు సంవత్సరాలు కలిపి 79.73 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ఇయర్‌లో 80,096 మంది పరీక్షలు రాయగా, 61,177 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 82.47 శాతం ఉత్తీర్ణతతో ముందంజలో నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా ఫస్ట్ ఇయర్‌లో రంగారెడ్డి జిల్లా 76.38 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. జనరల్, వొకేషనల్ కలిపి కూడా మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం సాధించింది.

**విజయం కొనసాగాలి -- కలెక్టర్ మను చౌదరి:**

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదే స్థాయిలో ఫలితాలు సాధించాలని సూచించారు. మూడేళ్లుగా జిల్లాలో ఉత్తీర్ణత శాతం క్రమంగా పెరుగుతూ వస్తోంది. దీంతో మేడ్చల్ జిల్లా విద్యారంగంలో ముందంజలో కొనసాగుతోంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై 286 మంది పట్టివేత

**వీకెండ్ తనిఖీల్లో భారీగా కేసులు నమోదు**

**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి)**

మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 286 మందిని పట్టుకున్నారు. వాహనాల వారీగా నమోదైన కేసుల్లో ద్విచక్ర వాహనాలు 251, త్రిచక్ర వాహనాలు 9, నాలుగు చక్రాల వాహనాలు 26గా ఉన్నాయి. హెవీ వాహనాలకు సంబంధించిన కేసులు నమోదు కాలేదని తెలిపారు. పట్టుబడిన వారిలో రక్తంలో ఆల్కహాల్ స్థాయి ఆధారంగా 36 నుండి 200 మి.గ్రా/100 మి.లీ మధ్య 259 మంది, 201 నుండి 300 మి.గ్రా/100 మి.లీ మధ్య 17 మంది, 301 నుండి 550 మి.గ్రా/100 మి.లీ మధ్య 10 మంది ఉన్నట్లు వెల్లడించారు. పట్టుబడిన వారందరినీ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని, ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023 సెక్షన్ 105 ప్రకారం కేసులు నమోదు చేసి గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏప్రిల్ 5 నుండి 11 వరకు 218 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు




కోర్టుల్లో పరిష్కరించగా, 30 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా, 2 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ, 186 మందికి కేవలం జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.


# గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలోఅంగడి కిష్టాపూర్‌లో ఉచిత కంటి పరీక్షలు



**మర్కుక్ ఏప్రిల్ 12 (మీడియా టుడే)**

మాకు మండల పరిధిలో ని అంగడికిష్టాపూర్ లో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సూచన మేరకు అవసరమైన వారికి కంటి అద్దాలను సర్పంచ్ గారి ఆర్థిక సహకారంతో ఉచితంగా అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండల్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, చింతల రామచంద్రం (లయన్స్ క్లబ్), వార్డు మెంబర్లు మహేశ్,నాగరాజు, శ్రీనివాస్ గ్రామ నాయకులు దుద్దెడ నర్సింలు ,బాల్ రెడ్డి , మల్లేశం, స్వామి రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నిశ్చితార్థ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు



**నడిగూడెం ,ఏప్రిల్ 12(మీడియా టుడే)**

మండలంలోని శ్రీరంగాపురం సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన, నడిగూడెం మాజీ వైస్ ఎంపీపీ, రజక సంఘం రాష్ట్ర నాయకులు కొరట్ల శ్రీనివాస్ కుమార్తె అనిత ,సాయి నిశ్చితార్థా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ప్రజాసంఘాల నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ,ఎస్ కే సైదా ,దేవరశీ వెంకటరెడ్డి, కె.వి నారాయణ ,ఎం ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఏనుగుల వీరాంజనేయులు, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితలలో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12 :**



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు విడుదలైన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం ప్రథమ సంవత్సరంలో 97 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఉత్తీర్ణులైన వారు 50, పాస్ పర్సంటేజ్ 51.54% , మరియు ద్వితీయ సంవత్సరంలో 101 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఉత్తీర్ణులైన వారు 73, పాస్ పర్సంటేజ్ లె72.27% ఉందని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో మొదటి ర్యాంక్ సాధించిన వేములవాడ జ్యోతి వీూజ 465/470 , వేగ్గలం విష్ణుప్రియ దీూజ 388/440 , గుడెల్లి అలేఖ్య జజుజ 445/500 , మరియు ద్వితీయ సంవత్సరంలో మొదటి ర్యాంకు సాధించిన దుర్మిట్ల రాకేష్ వీూజ 978/100 పొన్నం మోక్షిత దీూజ 948/1000 భూపతి శిరీష జజుజ 870/1000, ఉత్తిర్ణులైనారు అని ప్రిన్సి పల్ తెలిపారు ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

# ఆర్యభట్ట గ్రూప్ చైర్మన్‌కు ఉత్తమ విద్యా నాయకుడు అవార్డు

**- విద్యారంగంలో విశేష సేవలకు గుర్తింపు**




**ఉప్పల్, ఏప్రిల్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**

హైదరాబాద్‌కు చెందిన ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బి. శ్రీనివాసులు ఉత్తమ విద్యా నాయకుడు అవార్డు అందుకున్నారు. టైమ్ టు గ్రో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఆయనకు ప్రదానం చేశారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని వివాంత హోటల్‌లో నిర్వహించిన ఎడ్యుకేషన్ సమ్మిట్--2026 సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. విద్యారంగంలో ఆయన చేసిన విశేష సేవలు, నూతన ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పట్ల చూపుతున్న కట్టుబాటుకు గుర్తింపుగా ఈ గౌరవం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ అవార్డును పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులందరికీ అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు. ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో మరో మైలురాయిగా ఈ అవార్డు నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన జగిత్యాల విద్యార్థి

**జగిత్యాల మీడియా టుడే - ఏప్రిల్ 12**



ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల లో జగిత్యాల పట్టణానికి చెందిన మేనెన్ని హిరణ్య రావు కు 470 మార్కుల కు గాను 467 మార్కుల తో గ్రేడ్ ఎ సాధించింది..ఆమె సాధించిన మార్కుల కు గాను పలువురు ఆమె ను అభినందించారు..

# వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేటలో వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ మరియు నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం నర్సంపేట మినీ స్టేడియంలో ఆదివారం ఉదయం నిర్వహించగా, ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యానికి సంబంధించిన ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ నడక (వాకింగ్) చేయడం ద్వారా స్త్రీ, పురుషులు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో సేవలందించిన వైద్య సిబ్బంది గొడిశాల భాస్కర్ గౌడ్, వీరబోయిన శ్రావణ్ కుమార్, మేడ రాము, పాలడుగుల రవిలకు వాకర్స్ ఇంటర్నేషనల్ 303 మరియు నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి గుర్తింపుగా టీ-షర్టు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, రాపాక చంద్రమౌళి, వెంగళ బిక్షపతి, కల్తీ సారంగపాణి, పెనక రామస్వామి పాల్గొన్నారు.అలాగే సహాయ కార్యదర్శులు హైమద్ పాషా, ఈసాల లక్ష్మయ్య, వీరస్వామి, శ్యాంప్రసాద్, రాజేంద్ర బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశపాక అశోక్, సభ్యులు భానోత్ వెంకన్న, అశోక్, వరప్రసాద్, స్టేడియం ఇన్చార్జి మరియు కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ సహా సుమారు 250 మంది స్త్రీ, పురుషులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**వచ్చారు.. వెళ్లిపోయారు నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు కాటా తోనే**

**పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**


**రహదారుల నిర్మాణ కోసం 300 కోట్లు మంజూరు : కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 12 :**

వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి లు పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన పటాన్ చెరు వ్యవసాయ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఏపూరి శివానందం, పాలకవర్గాన్ని దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలు సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా గెలిచి పటాన్ చెరు నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉండి పటాన్ చెరు నియోజకవర్గానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారని అన్నారు. నాటి అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని చెప్పారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పటాన్ చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. అందులో భాగంగా పటాన్ చెరు వ్యవసాయ కమిటీ ఏర్పాటయిందని, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని చైర్మన్ శివానంద, పాలకవర్గానికి సూచించారు. కాంగ్రెస్ లోకి వచ్చారు.. వెళ్లిపోయారు...వారితో పటాన్ చెరు నియోజకవర్గానికి ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు కాటా శ్రీనివాస్ గౌడ్ తోనే ఉన్నారని అన్నారు. కేవలం 7 వేల ఓట్ల మెజార్టీతో కాటా శ్రీనివాస్ ఓడిపోయాతన్నారు. మరో అవకాశం వచ్చిందని కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో పనిచేయాలన్నారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కు మీరే బలం, మీరే ధైర్యం.. వచ్చే ఎన్నికల్లో కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేగా కచ్చితంగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ 300 కోట్లు నిధులు మంజూరు చేసాం :**

వివేక్ వెంకటస్వామి , కార్మిక శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రిపటాన్చెరు నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధి కోసం రూపాయలు 300 కోట్లు



మంజూరు చేసినట్లు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. పనులు మొదలు పెట్టాలని సూచించారు. కాటా శ్రీనివాస్ గౌడ్ , నీలంమధు ముదిరాజులు స్వల్ప మెజార్టీలతో ఓడిపోయారని, వచ్చే ఎన్నికల్లో వారిని గెలిపించుకొని పటాన్ చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. సన్మాన కార్యక్రమంలో ౧+××జ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి చైర్మన్ గా శివానందం, వైస్ చైర్మన్ గా రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా బిక్షపతి, మైపాల్, నాగరాజు, నర్సింలు, బాలరాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్, ఇమ్రాన్, సునీత, హమీద్, సామయ్య, మల్లయ్య, గోపాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతకుముందు పటాన్ చెరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి దామోదర రాజనర్సింహ పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో భారీ బైక్ ర్యాలీగా సన్మాన సభకు విచ్చేశారు.

# ప్రజల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ /మీడియా టుడే,ఏప్రిల్ 12, 2026:**

ప్రజల రక్షణ, సమస్యల పరిష్కారం, భద్రత కొరకు పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మల్టీ జోన్-1 ఐ.జి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి ఎ.సి.పి. కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, భద్రతకు, సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని, ప్రజారక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరై డ్రైవర్లకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చట్టం ఒకటేనని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించవలసిందేనని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రహదారి సౌకర్యాలు పెరుగుతున్నాయని, తదనగుణంగా వాహనాల వినియోగం పెరుగుతుందని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ఒక రహదారి ప్రమాదం ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడేస్తుందని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. గతంలో కంటే వాహనాల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు వాహనాలను మరింత జాగ్రత్తగా నడపవలసిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. వాహనాలు రహదారికి ఎడమవైపు నుండి వెళ్లాలని, ఎట్టి పరిస్థితులలో ముందు వెళ్తున్న వాహనాలను ఎడమవైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు భీమా చెక్కులు అందజేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు రామగుండంలోని జ్యోతి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కేజీబీవీ విద్యార్థినిలు







**మీడియా టుడే మధిర:**

తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కేజీబీవి బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎస్ ఓ సరిత తెలిపారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పెనుగొండ కావ్య సెకండ్ ఇయర్ ఎంపీసీ 928/1000, పల్లె కంటి మమత సెకండ్ ఇయర్ బైపిసి నందు 904/1000 మార్కులు సాధించినారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శైలు388/470 బైపిసి లో వి రేణుక 388/440 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్య కుసుమాలను కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

# శ్రీ పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 12**

కల్వకుర్తి మండలంతర్నికల్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకుని,తీర్ధ ప్రసాదాలు స్వీకరించడంజరిగింది,అనంతరంమాట్లాడుతూ..పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులురాజు, ఆంజనేయులు ,శ్రీశైలం,రమేశ్,సురేష్,కృష్ణయ్య,పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ బండారు



**మీడియా టుడే మధిర:**

బోనకల్ మండలం లక్ష్మీపురం సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని క్వింటాల్కి 2400 రూపాయలు గిట్టుబాటు ధర మక్కల కేంద్రంలో అమ్మకొనుటకు వెసులుబాటు కల్పించామన్నారు. లక్ష్మీపురం సొసైటీ ద్వారా గోవిందపురం,గార్లపాడు, తూతుకుంట్ల గ్రామం రైతులు తమ పంటను అమ్ముకోవచ్చు అని తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్, సర్పంచి మంద కరుణ,మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు సదరు అధికారుల సమక్షంలో ఆదివారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తెస్తే దళారుల చేతిలో మోసపోకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకుడు రమేష్, కళ్యాణపు నాగేశ్వరావు,చక్రి సాహెబ్, చేబ్రోలు వెంకటేశ్వరావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, సంగయ్య తూతుకుంట్ల సర్పంచి రామ నరసయ్య, పుల్లయ్య, మనోజ్ కుమార్ ,సత్య నారాయణ, పలు గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు

# పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 12**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ దేవత పోచమ్మ నూతన దేవాలయ నిర్మాణంతోపాటు,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షులు బావండ్ల మధు గోపాల్ నాయక్,జోతయ్య,దారమోని గణేష్,మున్నా నాయక్,,గంధం కిరణ్ ప్రసాద్,శేఖర్ గౌడ్,అనిల్, కంటం రవి,పూరి రమేష్ ,బుచ్చిబాబు ,వంశీ,కృష్ణ, పవన్,దేవయ్య, కృష్ణ,మాణిక్యం ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి కళాశాలలో విద్యార్థినుల మార్కుల ప్రభంజనం

**మందమర్రి మీడియా టుడే ఏప్రిల్ 12,2026**




స్థానిక సింగరేణి బాలికల జూనియర్ కళాశాలలో స్టేట్ ర్యాన్క్ లతో మళ్ళీ ఈ సంవత్సరం కూడా ముర్కుల మొత మ్రోగించారు.ప్రథమ సంవత్సరపు పరీక్షల ఫలితాలలో మ్యాథ్స్-2 విభాగశీలో నల్లాని వైష్ణవి 458/470 మాటేటి సాత్విక 429/470 లింగాల శ్రావణి 427/470 లు సాధించారు. బైపీసీ-× విభాగంలో ॥ కస్తూరి. అక్షరజ్యోతి 436/440ఏ ఖుషిచక్రవర్తి 422/440 జంగపెల్లి. అంటశీ 416/440 ల సాధించారు. సీఈసీ × విభాగంలో ముస్కాన్ ఫాతిమ 450/500 ఏ కొండా లక్ష్మిప్రసన్న 406/5000 సాధించారు. అదేవిధంకా దృతీయ సం॥రపు పరీక్షల ఫలితాలలో రౌధ కాతున్ 937/1000 చీర్ల వైష్ణవి 874/1000 శ్రీ బొగ్గు స్రవంతి 795/1000 4 బోయిని శివాత్మిక 754/1000 మార్కులు సాధించారు. ఇంతటి స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థినులను, వారి సిబ్బంధిని కళాశాల కర్సపాండేంట్ శ్రీ హీరా లాల్ ఉపాధ్యాయ అభినందించారు.

# సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ సుకాన్ 2026 వేడుకలో అలరించిన సతీష్




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 12 )**
మ్యూజిక్ అకాడమీ బృందం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించిన సుకాన్ 2026 వేడుకలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందంతో అలరించారు. ఇంత చక్కని అవకాశం కల్పించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,,ఏనుగు నర్సింహా రెడ్డి కీ అందె భాస్కర్ లకీ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులూ , వీరబాబు, నాగమణి, రాణి , అపర్ణ, గంగ, రమణ,ధనమ్మ, లావణ్య, అనురాధ, సుజాత, భువన,సంధ్య, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

## ఇవే మనమిచ్చే వనజీవి రామయ్య కి నిజమేనా నివాళులు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : పద్మశ్రీ వనజీవి రామయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్ 53వ డివిజన్ లో డా.కడవెండి వేణుగోపాల్ప్రముఖ సామాజికవేత్తపర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటడం జరిగినది ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ యువత వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాలుష్యం లేని వాతావరణంగా చేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బొడ్ల నారాయణ రావు , పెద్దినేని కృష్ణమూర్తి , ఎర్రగుంట మధుసూదన్ రావు , మాధవరపు సీతారామచంద్రమూర్తి , ఎడ్ల నాగేశ్వరరావు , ఆర్ జె వెంకటేశ్వర్లు , కంది నాగాచారి , కోట రామకృష్ణమరియు చిన్నారులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగిశీది.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ అరోరా కళాశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 (మీడియా టుడే)**




ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను శ్రీ అరోరా కళాశాల ప్రిన్సిపల్ పోరెడ్డి దుర్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాల్లో ఎంపిసి ప్రథమ సంవత్సరం విభాగంలో పి భవాని (463/470), సీఈసీ విభాగంలో ఐ శివసాయి (427/500) మార్కులు సాధించగా వారికి ప్రత్యేకంగా స్వీట్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పోలగాని మట్టయ్య, నాయిని రాజశేఖర్, కొండారి వెంకటేశ్వర్లు, మల్లికంటి పరమేష్, మానె నర్సింహ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ



**మందమర్రి మీడియా టుడే ఏప్రిల్ 12 2026:**
ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ వేదిక నిర్వాకులు సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు డాక్టర్ గోవర్ధన్ ఎండి ఇసాక్ చందర్ బి శంకర్ లు తెలిపారు. ఆదివారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు భారతదేశంలో జన్మించడం వల్లనే దేశ ప్రగతి ప్రజల సంక్షేమం సాధ్యమైందని చెప్పారు. అహర్నిశలు రాజ్యాంగం రచించడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. అంబేద్కర్ లేకపోతే రాజ్యాంగ లేదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న అందరు కూడా ఆయన జయంతిని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ రాజ్యాంగం ప్రస్తుతం ఉందని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని కూడా తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ రాలి ఈ ర్యాలీ రాష్ట్రీయ రహదారి జయశంకర్ చౌరస్తా నుండి కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా ఆయా కాలనీల మీదుగా మార్కెట్ చేరుకొని అంబేద్కర్ వద్ద ముగుస్తుందని చెప్పారు. అనంతరం రాత్రి 7 గంటలకు మందమరి మార్కెట్ సెంటర్లో అంబేద్కర్ చిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేసేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ తోపాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ చెప్పినట్లు బోధించు సమీకరించి పోరాడు అనే నినాదంతో సంఘటిత శక్తిని చాటాలని చెప్పారు. ఈ సమావేశంలో సభ్యులు ఆయా కుల సంఘాల నాయకులు జే పోషం కనకం రవీందర్ దాసరి నరసింహ పాత వీరస్వామి దుర్గం రాంబాబు తుంగ పిండి శ్రీనివాస్ అనిల్ డాక్టర్ శ్రీనివాస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం

## హాజరైన రాజకీయ పార్టీల ఉద్యమ కారులు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యాన్ పెస్టో లో చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కారుల ఆధ్వర్యంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎంతోమంది అమరులైనారని ఫలింగానే స్వరాష్ట్రం వచ్చిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని అందువల్ల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈరోజు వివిధ రాజకీయ పార్టీల ఉద్యమ కారులు, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద గల శ్రీధర్ హోటల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు అధ్యకతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సీలం పాపారావు, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కన్వీనర్




డాక్టర్ పాలకుర్తి కృష్ణ, తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కేళోతు రవిచంద్ర చౌహాన్, తోటపల్లి శ్రీను, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, యానాల సాంబశివా రెడ్డి, ఉద్యమ కారుల ఫోరం పాలేరు కన్వీనర్ ఎదుగట్ల చిట్టిమల్లు, పుట్టభత్తిని బాలస్వామి, తెలంగాణ ఉద్యమ సాధన ప్రసంసా పత్ర గ్రహిత తెలగమళ్ళ గోవిందు, తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రమాదేవి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి. మరియాకుమారి, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొడ్డు గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తరుని కార్ డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో నూతన చలివేంద్రం ప్రారంభం

## సర్పంచ్ బచ్చలకూరి శ్రీను



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 12 )**
ఈరోజు ఉదయం కల్మలచెరువు గ్రామం లో కెనరా బ్యాంకు దగ్గర కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో.శ్రీ తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో.. ఏర్పాటు చేసిన నూతన వేసవి చలివేంద్రం ప్రారంభించడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీను, ముఖ్యఅతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత కమిటీ సభ్యుల చేతుల మీదుగా మంచినీళ్లు అందజేసి దాహార్తిని తీర్చడం జరిగింది. చల్లటి వాటర్ తో పాటు లెమన్ జ్యూస్ పంపిణీ చేశారు, కమిటీ సభ్యుడు కొప్పునూరి మురళి సొంత ఖర్చులతో నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా..గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని, వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని, ఉపయోగకరమైనదనీ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు. అదేవిధంగా ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు మరియు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకొని చల్లని నీళ్లు తాగి దప్పిక తీర్చుకోవాలనీ కోరారు రోజురోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి వేడిమికి గురి అవుతున్నారనీ, వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కొరకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగశేఖర్, కమిటీ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగయ్య, కమిటీ మహిళా ప్రెసిడెంట్ అనంత్ ప్రమీల, వార్డు నెంబర్ అమరవరపు నాగయ్య, కమిటీ వైస్ ప్రెసిడెంట్ లు బాలెన వెంకటకృష్ణ, పోతురాజు పెద చంద్రయ్య, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కొప్పునూరి మురళి, మీసాల వెంకటేశ్ ఏ ఇ ఓ , రువ్వ నరసయ్య,లావణ్య, మీసాల ముత్తయ్య,మాజీ సర్పంచ్ జమ్ము మగత నాయక్, ఉమ్మడి కృష్ణారెడ్డి, మూలగుండ్ల వీరారెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, మీసాల సైదులు, పున్న రాములు, కామల్ల శ్రీకాంత్ అమరవరపు నాగేష్, లింగయ్య, అనిల్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన సోమపంగు శర్మని

**కోదాడ, ఏప్రిల్ 12 (మీడియా టుడే)-:**



ఆదివారం విడుదలైన జూనియర్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సోమపంగు శర్మని హైదరాబాదు మహిళ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ ఫస్టియర్ లో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు, శర్మని తల్లి నడిగూడెం కేజీవీబీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తుండగా తండ్రి నాగరాజు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ పిల్లలను ఉన్నతంగా చదివించాలని భావించారు, తల్లిదండ్రుల కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచటం పట్ల కళాశాల యజమాన్యం, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతోపాటు పట్టణంలోని పలువురు శర్మనీకి ప్రశంసలు అందజేశారు

# 140 వ, మేడే బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12**




జిల్లా కేంద్రం లో 140 వ, మేడే బహిరంగ సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరనించిన కామ్రేడ్స్ సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో జరగబోయే 140 వ మేడే బహిరంగ సభ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రదర్శన ప్రారంభం అయి పాత బస్టాండ్ మీదుగా శాంతినగర్ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటుందని అన్నారు ఈ బహిరంగ సభకు కార్మికులు, రైతులు ,కూలీలు , విద్యార్థులు , యువకులు , పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో కామ్రేడ్ సోమిశెట్టి దశరథం , కామ్రేడ్ ఒల్లాల కిషోర్ కామ్రేడ్ భామండ్ల రవీందర్ ,కామ్రేడ్ గుజ్జే దేవదాస్ ,కామ్రేడ్ వల్లే రవి, కామ్రేడ్ కూరపాటి సతీష్ జిల్లా నాయకులు సత్తయ్య రాంప్రసాద్ సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీసీలో రాష్ట్ర స్థాయి 2వ స్థానం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 12:**



రాయికల్ పట్టణానికి చెందిన గూడురి రాము-బాగ్యశ్రీల కూతురు గూడురి శ్రీవైష్ణవి ఆదివారం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సర పలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం సాదించింది. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది. ప్రతిభ కనబర్చిన శ్రీవైష్ణవిని పలువురు అభినందించారు.

## మృతుడు కుటుంబానికిఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 12**

కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ నిన్న కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మృతుడి కుటుంబంకి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయం అందించటం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల టీమ్ సభ్యులు అనిల్ దాదామోని ,వార్డు సభ్యులు లోకేష్,పర్వతాలు,ఎనమల వెంకటయ్య, పరమేష్, బైరాపురం తిరుపతయ్య , శివ, కుర్మయ్య, కృష్ణ, ప్రవీణ్ మరియు ఆడెపు అశోక్, ఉడుతల భీమయ్య,వసంత మహేష్,బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రైమ్ లను నిరోధించటానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరం -సర్పంచ్ పాలకి సురేష్



**కోదాడ, ఏప్రిల్ 12 (మీడియా టుడే)-:**

గ్రామంలో క్రైమును నిరోధించడానికి నిఘా నేత్రాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మానిటర్ లో పరిశీలిస్తున్న రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ సహకారంతో దోరకుంట సర్పంచ్ పాలకి సురేష్, గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. త్వరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ హుజూర్ నగర్ గ్రామాల పరిధిలోగల సిసి కెమెరాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ వనపర్తి పిచ్చయ్య, శీలం కోటేశ్వరరావు, పత్తిపాక రమేష్, నోముల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బడే నాగజ్యోతి శుభాకాంక్షలు

**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 12,మీడియా టుడే.**



రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన సందర్భంగా ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మరియు నియోజకవర్గ దీ=రా పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ములుగు జిల్లా విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5వ స్థానంలో, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 4వ స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే విధంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు నిరుత్సాహపడకుండా, ఆత్మస్థైర్యంతో మళ్లీ ప్రయత్నించి విజయాన్ని సాధించాలని సూచించారు. చివరగా, విద్యార్థుల మనోభావాలను గౌరవించాలని, ఫలితాల ఆధారంగా వారిని ఇతరులతో పోల్చకుండా ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, సమాజాన్ని ఆమె విజ్ఞప్తి చేశారు. "మీ అందరికీ మరిన్ని విజయాలు దక్కాలని కోరుకుంటూ… ఆల్ ది బెస్ట్" అని ఆమె అభినందనలు తెలిపారు.

# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

**హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి**

**హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం**

**సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ,ప్రజారోగ్య రంగంలో మైలురాయి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే "జిల్లా ఫస్ట్"గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి.హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14-15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది.ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి.ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి."నివారణ చికిత్స కంటే మిన్న" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

**ఫస్ట్ ఇయర్ లో వరుస స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు**

**ఇంగ్లీష్ లో 100 కు 100 మార్కులు సాధించిన విద్యార్థి**

**సెకండ్ ఇయర్ లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ**



**కోదాడ, ఏప్రిల్ 12 (మీడియా టుడే)-:**

ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ లో వరుసగా 468, 467, 466, 465 మార్కులు సాధించి వరుస స్టేట్ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 467 మార్కులతో డి చరిష్మా, ఎస్ విమల లు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించాడు. వైష్ణవి 466, అంజనీ 465 లు మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వీరు 432 మార్కులు సాధించాడు. సెకండ్ ఇయర్ లో అమృత సుధా వర్షిణి 988, లక్కం రక్షిత 987, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు.ఇంగ్లీష్ పేపర్ లో 100 మార్కులు సాధించిన విద్యార్థి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ లో కాలేజ్ కి చెందిన ఎస్ విమల 100కు 100 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించింది. తొలిసారిగా ఇంగ్లీష్ పేపర్ లో 100 కు 100 మార్కులు సాధించడం తమ కాలేజ్ కు గర్వకారణమని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఈ ఫలితాల మాదిరిగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి ర్యాంకు లు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ , పీఆర్వో మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రేస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థుల విజయం గర్వకారణం - రేస్ చైర్మన్ బాణాల వసంత రెడ్డి అభినందనలు**




**కోదాడ, ఏప్రిల్ 12 (మీడియా టుడే)-:**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన రెడ్డి శ్రీ తేజన్య ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు పొందగా, సిహెచ్ యామిని 467 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించారు.అలాగే ఎన్ మౌనిక, జి భవ్య శ్రీ, ఆర్ శ్రీనిజా రెడ్డి, జైనబ్‌లు 466 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన అధ్యాపకులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిత్రుడు బాలకృష్ణ జ్ఞాపకార్థంగా విగ్రహ ఆవిష్కరణ చేసిన స్నేహితులు

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 12)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం సాంబాయ పెల్లి గ్రామానికి చెందిన చల్ల బాలకృష్ణ అనే యువకుడు గత కొన్ని నెలల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించాడు దీంతో తమ చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి తమ జ్ఞాపకార్థంగా బాలకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు తమ స్నేహితుడికి ఇదే తమ నిజమైన నివాళిగా గుర్తు చేసుకుంటున్నాను ఈ విగ్రహా ఆవిష్కరణ కు గ్రామ పెద్దలు బాలకృష్ణ స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# త్వరలోనే పరిహారం అందజేస్తాం

**కాలువలు తీసేందుకు రైతులందరూ సహకరించాలి**

**నాలుగు వరసల రహదారి నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలి..**

**రైతులు ఆయిల్ ఫామ్ ను సాగు చేయాలన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12**

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు త్వరలోనే పరిహారం అందజేసి కాల్వ పనులు పూర్తి చేస్తామని,అందుకు ప్రతి రైతు సహకరించాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ స్కూళ్లలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం చిగురుమామిడి రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రికరణ పథకం 2025,2026 రైతులకు వచ్చిన వ్యవసాయ పనిముట్లు,యంత్రాలను పంపిణీ చేశారు.అవసరం ఉన్న,అర్హత కలిగిన ప్రతి రైతుకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.5ఎకరాల పైన ఉన్న రైతులు ఆయిల్ ఫాం సాగు చేయాలని, చిన్న గ్రామాల్లో 50ఎకరాలు పెద్ద గ్రామాల్లో వంద ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు.ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు కోతులు, పకృతితో ఎలాంటి ఇబ్బందులు ఉండదని అవసరమైతే నర్మట ఆయిల్ ఫ్యాన్ ఫ్యాక్టరీని విజిట్ చేయాలని కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు రావాలంటే పిల్ల పాపలతో వచ్చి తీసుకెళ్లే పరిస్థితి ఉండేదని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనువెంటనే చెక్కులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు జరిగే నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని, ప్రస్తుత వేసవికాలంలో రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకాడే,ఆర్డీవో మహేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సర్పంచ్ ఆకారం భవాని శివప్రసాద్, తాహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,పలు గ్రామాల సర్పంచులు మార్క రాజ్ కుమార్ గౌడ్,గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, జంగా శిరీష వెంకటరమణారెడ్డి, కొంకట మౌనిక, సన్నీల్ల కవిత వెంకటేశం,అలవాల శంకర్,చింతపూల నరేందర్, అల్లేపు సంపత్, గోగురి లక్ష్మి మురారి రెడ్డి,గూళ్ల రజిత రాజు,మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్,చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీపురం కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12 :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం కాలనీ ఆంజనేయ స్వామి , శివాలయ ప్రాంతంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు సహకారంతో.. ఎంపీ నిధుల నుండి10 లక్షల రూపాయల నిధులను కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించారు. దీనికి సంబంధించిన పనులను ఆదివారం రోజున మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి.. భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రులకు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం అతిథులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,స్థానిక డివిజన్ కార్పొరేటర్ గాదే రూప- శ్రీనివాస్,కాలనీ అధ్యక్షులు కర్నె రాజమౌళి, ప్రధాన కార్యదర్శి చావ నాగేశ్వరరావు, ముఖ్య సలహాదారు చిందం శ్రీనివాస్, బల్మూరి రామచంద్రరావు, కోల అన్నారెడ్డి, పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు

## రేకొండ రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12**

: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ రైతుల దశాబ్దాల కల అయిన సీలింగ్ భూముల క్రమబద్ధీకరణ సమస్య పరిష్కారానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఆదివారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రేకొండ గ్రామ రైతు బాధితులు కలిసి తమ విన్నపాన్ని అందజేశారు.ప్రజా దర్బార్ హామీ దిశగా ముందడుగు గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రైతులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అప్పుడే సానుకూలంగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని రైతులు గుర్తు చేశారు. ఆదివారం రోజున చిగురుమామిడి మండల రైతు వేదిక వద్ద రైతులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు. 120 ఎకరాల భూమి సమస్యపై ప్రత్యేక దృష్టి రేకొండ గ్రామ పరిధిలోని సుమారు సీలింగ్ భూముల సమస్యను ప్రభుత్వం పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. నిబంధనల ప్రకారం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. మంత్రి స్పందనపై రేకొండ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ,గత ప్రభుత్వాల హయాంలో పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకం కలిగిందని రైతులు పేర్కొన్నారు. తమ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీఓ మహేశ్వర్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మారెడ్డి, గాదెపాక సునీల్, రేకొండ రైతులు పరుపాటి వెంకట్ రెడ్డి, గడ్డం కొమురయ్య, అరిగేలా రాజేందర్, బావు సుధాకర్, పొర్ల మల్లయ్య, గంగం ఆదిరెడ్డి, రాగుల సంపత్ రెడ్డి, చాడ సతీష్ రెడ్డి, అప్పల రాజయ్య, పిక్కాల శ్రీనివాస్, మామిడి చంద్రయ్య, మామిడి వెంకటయ్య, అందే సతీష్, వంగ అనిల్ కుమార్, చెంచల సంజీవ్, చెంచల మొండయ్య, చెంచల లక్ష్మయ్య, మల్ల రాజవ్వ, కొంగుండ చేరాలు, కాశపాక వెంకటవ్వ, పీరల్ల రవీందర్ తదితరులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పలితాల్లో రాయికల్ విద్యార్థుల ప్రతిభ

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 12:**

ఆదివారం విడుదలైన ఇంటర్ పలితాల్లో రాయికల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.

**కెజిబివి కళాశాలలో...**

మండలంలోని అయోధ్య కెజిబివి విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రత్యేక అధికారి శోభారాణి తెలిపారు. సిఈసి మొదటి సంవత్సరంలో ఎన్. సంజన 491, ఎంపిఎచ్డబ్ల్యు మొదటి సంవత్సరంలో టి. స్నేహిత...ఎస్. వైష్ణవి 469, సిఈసి రెండో సంవత్సరంలో ఎన్. నందిని 978, ఎంపిఎచ్డబ్ల్యు రెండో సంవత్సరంలో ఎస్. శృతి 988 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**ప్రభుత్వ కళాశాలలో....**

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో రెండో సంవత్సరంలో 53శాతం, మొదటి సంవత్సరంలో 32శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. రెండో సంవత్సరంలో అనూష 938, లహరి 920, నిఖిత 912.... మొదటి సంవత్సరంలో పవిత్ర 468, రాధిక 426, అనూష 424 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**మోడల్ కళాశాలలో...**

మండలంలోని మోడల్ కళాశాలలో రెండో సంవత్సరంలో 75 శాతం, మొదటి సంవత్సరంలో 66 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పూదరి తెలిపారు. ఎంపిసి రెండవ సంవత్సరంలో రష్మిత 979, బైపిసీ రెండో సంవత్సరంలో దిల్షత్ 943, సిఈసి రెండో సంవత్సరంలో శ్రీనిధి 942.... ఎంపిసి మొదటి సంవత్సరంలో వైభవి 462, బైపిసీ మొదటి సంవత్సరంలో రిషిత కుమారి 416, సిఈసి మొదటి సంవత్సరంలో శాన్వి 451 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**ప్రణతి కళాశాలలో....**

రాయికల్ పట్టణంలోని ప్రణతి కళాశాలలో రెండో సంవత్సరంలో 75 శాతం, మొదటి సంవత్సరంలో 67 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బందెల తిరుపతి తెలిపారు. ఎంపిసి రెండవ సంవత్సరంలో చందనగిరి హర్షవర్ధన్ 968, కొలిపాక వర్షిని 922, బైపిసీ రెండో సంవత్సరంలో ముస్కన్ బేగం 910, ద్యావల్ల మాధురి 881, సిఈసి రెండో సంవత్సరంలో జక్కుల రాకేష్ 791.... ఎంపిసి మొదటి సంవత్సరంలో విజయ్ 436, బైపిసీ మొదటి సంవత్సరంలో నాయిని అక్షయ 322, సిఈసి మొదటి సంవత్సరంలో కొల్లూరి ఆకృతి 334 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో రిషి విద్యార్థుల ప్రభంజనం

## ఎంపీసీ, బైపిసి విభాగాల్లో రికార్డు స్థాయి ఫలితాలు



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**

ఆదివారం రోజువిడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రికార్డు స్థాయి ఫలితాలు నమోదు అయ్యాయి.ప్రథమ సంవత్సరం ఫలితాలోఎంపీసీ విభాగం నుండియు. వినయ్ కుమార్ గౌడ్ 468/470 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వేణుమాధవ్ రెడ్డి,జి. అంకిత్, జి. మాధురి, ఎ. కార్తీక్ రెడ్డి, సృజన విద్యార్థులు 467 మార్కులతో ప్రతిభ చాటారు.

**బైపిసి విభాగం నుండ**

కె. అక్షిత, తానియా మహమూద్ 438/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. శ్రావణి, భవిత, సౌమ్య, సురేంద్ర చక్రవర్తి, అక్షిత, ఆయేషా జువా, అఖిల ,అశ్లేష యాదవ్, మౌనిక, రిషిత, నాగ సాయి వైష్ణవి, మైవిన్, కె. మీనాక్షి సహా 14 మంది విద్యార్థులు 437 టాప్ మార్కులు సాధించారు.

**ద్వితీయ సంవత్సరం ఫలితాలో**

**ఎంపీసీవిభాగంలో**

ఎం. భావన 995/1000 మార్కులతో రికార్డు స్థాయి ఫలితం సాధించారు. మొహమ్మద్ అశ్వాక్ అహ్మద్, సయ్యద్ మిస్బావుద్దిన్, శ్రీవిద్య 992 మార్కులు సాధించగా, కోటేశ్వర్ 990 మార్కులు సాధించారు.

**బైపీసీ విభాగంలో**

అఫ్సా మోయిన్, పి. గాయత్రి , అమూల్య ఈ ముగ్గురు విద్యార్థులు 994/1000 మార్కులతో అగ్రస్థానాన్ని పంచుకున్నారు. ఫారియా, ఫాతిమా కదీర్ 993 మార్కులు సాధించగా, నందిని రెడ్డి, వైశాలి 992 మార్కులు, శ్రీనిధి 991, సృజన 990, సుమేరా బేగం 990 మార్కులతో ప్రభంజనం సృష్టించారుఈ సందర్భంగా కళాశాల చైర్పర్సన్ చంద్రకళ వెంకట్ , డైరెక్టర్ వెంకటయ్య , డీన్ భూపాల్ రెడ్డి గారు, అకాడమిక్ డీన్ కళ్యాణ్ బాబు గారు, ప్రిన్సిపాల్స్ రాఘవేంద్రరావు గారు, వెంకటరత్నం గారు, ప్రసన్న కుమారిఉత్తమ ఫలితాలుసాధించినవిద్యార్థులను అభిన దించారు. కళాశాల డైరెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలో కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12 :**

పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ను ముఖ్య అతిథిగా హాజరైన బల్మూరి కరుణాకర్ రావు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, గుర్రాల మహేశ్వర్ రెడ్డి , శ్రీరాం మొండయ్య, బొడ్ల శ్రీనివాస్ – బొడ్ల గీతారాణి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన తర్వాత విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు.ఈ కొత్త కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ స్కిల్స్ పెంచడశీ, ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ చక్రవర్తుల రమణచారి, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, పాక పావన క్రిష్ణ, కొలుగురి సదాశివ రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్, ఆచార్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మండల వాసికి నంది అవార్డు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 12:**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజుకు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో వేటూరి సుందర్ రామ్మూర్తి సాహిత్య స్వర్ణ నంది అవార్డును అందజేశారు. ప్రముఖ జబర్దస్త్ ఫేమ్ హాస్యనటులు చిట్టిబాబు, సినీ నిర్మాత విజయకుమార్, దైవాజ్ఞ శర్మలు అవార్డు అందజేశారు. నటరాజ్ తన చిన్నతనం నుండే పాటలు పాడడంలో ఆరితేరి అనేక వేదికల పైన ప్రదర్శనలను ఇచ్చి అనేక అవార్డులు సొంతం చేసుకున్నాడు..అతని కళా ప్రతిభను గుర్తించి నంది అవార్డును అందజేశామని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. నటరాజును గురువులు గంగాధరి అంజన్న గౌడ్, జుంబర్తి లక్ష్మణ్, జగిత్యాల జిల్లా సకల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అభి, కవులు, కళాకారులు అభినందించారు

# నిర్మల్‌లో జెసిఐ "నిర్మల్ స్ఫూర్తి" ఘన ఆవిర్భావం

**- యువతకు నాయకత్వ దిశగా కొత్త అడుగు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్నడా సముద్రాల వేణుగోపాల చారి**

**కీ నోట్ స్పీకర్ జోన్ ప్రెసిడెంట్ జె ఎఫ్ ఎస్ గౌతమ్ కుమార్ జైన్**




**నిర్మల్: మీడియా టుడే:ఏప్రిల్ 12:**
యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ, వ్యక్తిత్వ వికాసానికి మార్గం సుగమం చేసే అంతర్జాతీయ సంస్థ జేసీఐ (Junior Chamber International) నిర్మల్ పట్టణంలో తన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. "జెసిఐ నిర్మల్ స్ఫూర్తి" పేరిట ఏర్పడిన ఈ కొత్త చాప్టర్ ఇనాగురేషన్ మరియు ఇన్స్టాలేషన్ కార్యక్రమం పట్టణంలోని హోటల్ మారుతి ఇన్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమం నిర్మల్ జిల్లాలో యువతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందనే నమ్మకంతో నిర్వహించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఆయన మాట్లాడుతూ, యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను వెలికితీయడానికి జెసిఐ వంటి వేదికలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, అది బాధ్యత అని, సమాజాన్ని మార్చే శక్తి ప్రతి యువకుడిలో ఉందని ఆయన ప్రేరణాత్మకంగా చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన ఘట్టంగా జెసి వాడేకర్ లక్ష్మణ్ జెసిఐ నిర్మల్ స్ఫూర్తి ఫౌండర్ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అధికారికంగా కాలర్ ధరింపజేసి బాధ్యతలు అప్పగించిన వేళ సభికులు హర్షధ్వానాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, టీమ్ సభ్యులందరితో కలిసి నిర్మల్ జిల్లాలో యువతకు మార్గదర్శకుడిగా నిలబడతానని, సేవా కార్యక్రమాలు మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. అధ్యక్షుడితో పాటు సంస్థ కొత్త కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. జెసి డి. విశ్వశ్రీ సెక్రటరీగా, జెసి అనిల్ దూగ్గే ట్రెజరర్‌గా, జూనియర్ జెసి ప్రీతం జూనియర్ జెసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే జెసి డా. అల్లిడి సురేష్, జెసి గంధం సాయినాథ్, జెసి రమేష్, జెసి వెంకట్ రాకొండే, జేసీ సాయి కిరణ్, జెసి గౌతం, జెసి రాజేష్, జేసీ శ్రీలత, తదితరులు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జెసిఐ జోన్-12 అధ్యక్షులు జేఎఫ్ఎస్ గౌతమ్ కుమార్ జైన్ , జోన్ వైస్ ప్రెసిడెంట్ జేఎఫ్ఎం గుండం మహేందర్ హాజరై సభ్యులకు మార్గదర్శనం అందించారు. వారు జెసిఐ ద్వారా వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాకుండా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన CAPP (Chapter Administration and Parliamentary Procedures) శిక్షణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నేషనల్ ట్రైనర్ జేఎఫ్ఎం సాయి కిరణ్ బంటు ఈ శిక్షణను అందిస్తూ, నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ మేనేజ్‌మెంట్ మరియు సంస్థ నిర్వహణపై సభ్యులకు లోతైన అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో పాల్గొన్న సుమారు 20 మంది సభ్యులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. అదనంగా జెసిఐ హైదరాబాద్ స్ఫూర్తి అధ్యక్షులు జెఫ్ఎం సాయికుమార్ దిగవత్, సెక్రటరీ జెఫ్ఎం సిమ్రాన్ ఫరీక్ మరియు ఇతర సభ్యులు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. వారి హాజరు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, పాల్గొన్న వారందరికీ ప్రేరణనిచ్చింది. ముగింపులో, జెసిఐ నిర్మల్ స్ఫూర్తి రాబోయే రోజుల్లో వ్యక్తిత్వ వికాస శిక్షణలు, యువతకు కెరీర్ మార్గదర్శనం, రక్తదాన శిబిరాలు మరియు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థ నిర్మల్ జిల్లాలో యువతకు ఒక మార్గదర్శక వేదికగా నిలిచి, సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-నరేష్ పటేల్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12 :**
సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రములో మండల నాయకులు ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నరేష్ పటేల్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలతో పాటు ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యంపై తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో గొప్పగా ప్రచారం చేసిన ఆరు గ్యారెంటీలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, ప్రజలను ప్రజలను మోసం చేసినట్టేనని మండిపడ్డారు. మహిళలకు ఆర్థిక భరోసా, నిరుద్యోగ భృతి, రైతులకు మద్దతు, ఉచిత సేవలు వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని చెప్పి మాట తప్పారని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధరలు, సాగునీటి సౌకర్యాలు, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో కూడా అవినీతి, అసమానతలు ఉన్నాయని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల పథకంలో మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని, రామడుగు మండలంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, ఆరోగ్య రంగాల్లో సమస్యలు తీవ్రమై ఉన్నాయని, వాటికి తోడు ఆరు గ్యారెంటీల అమలు లేకపోవడం ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చిందని అన్నారు .ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల సాధన కోసం సీపీఎం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రయ్య , శివ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుండి సీనియర్ పాత్రికేయుడు శేఖర్ కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందిస్తాం

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 12 :**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని, ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం శేఖర్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శేఖర్ కుటుంబాన్ని దగ్గరికి తీసుకొని బాధపడకండి మేమున్నాం. మా కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటే ఉంటుందంటూ భరోసాయ కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తరపున మా ప్రజాప్రతినిధులు, మేమంతా కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేఖర్ కుటుంబానికి భోజన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ఆదుకోవడానికి ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా చేయూతనందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. శేఖర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితబిశ్రీనివాస్, ఏ ఎం సి ఛైర్మన్ కొత్తూరి మహేశ్,వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూషబిశ్యాంసుందర్, ఓలు గోత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరిబితిరుపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అద్భుత ఫలితాలు సాధించిన ప్రతిభ కాలేజ్




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
ఆదివారం రోజు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని యాజమాన్యం తెలిపింది. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ భాగం నుండి కే రిషిక 468/470, ఆర్ రిషిత 468/470, కే చందన 468/470, ఎస్ ప్రసన్న తార 468/470, వై నందకిషోర్ 468/470, డి అపూర్వ రాజ్ 468/470, జి జస్వంత్ 468/470, రిత్విక్ కుమార్ 468/470, వి. హృ షికేశ్468/470, ఏ శరద్యుతి 467/470, సి అభినయ 467/470, డి భువనకృతి 467/470, ఈ అభిలాషిని 467/ 470, జివిస్ శ్రావ్య వీణ ల67 బై 470, పి రఘుత్తమరావు 467 /470, శ్రీయ రెడ్డి 467 / 470, మౌనిక 467/470, స్నేహిత 467/470 మార్కులు సాధించారు. అలాగే బైపిసి విభాగం నుండి డి మానస 438 /,440, ఆర్ నవ్య 437/ 440, రోమన్ ఆఫ్ ఫిర్దోస్ 437 / 440, హనియా కురతుల్ లైన్ 437 / 440, ఇక్రరహ్మత్ 437 / 440, ఎం సాహితీ 436 / 440, జి శ్రీకాంత్ 436 / 440, కే.వీణా 436 / 440, షఫిన్ ఫాతిమా 437 /440 మార్గం సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగం నుండి కే వైష్ణవి 992/100, పి త్రిష, జి సాయి శ్రీ రెడ్డి ,కే శివాని, ఈ నేహా రెడ్డి 991/1000, జవేరియా కుర్రతు లైమ్, పి శ్రీ నితిన్, ఎం అమూల్య ,కే సిద్దార్థ ,పి సాయి చరిత, కే నిఖిల్ చారి, కే రాజేశ్వరి లు990/100 మార్కులు, అలాగే బైపీసీ విభాగం నుండి కేవైష్ణవి 992/1000, పి సుప్రజా 991/1000, కే రాజరాజే రాజేశ్వరి 990/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపిసి భాగంలో 4 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 432 మంది, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపిసి నుండి 900 పైగా మార్కులు సాధించిన వారు 508 విద్యార్థులు ఉన్నారని యాజమాన్యం తెలియజేసింది. ఈ అద్భుత విజయాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు ఈ ఫలితాలపై అహిర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రతిభా కళాశాల గౌరవ సలహాదారు మంజులాదేవి, లక్ష్మారెడ్డి, కె విష్ణువర్ధన్ రెడ్డి, కే రఘు వర్ధన్ రెడ్డి, కే జనార్ధన్ రెడ్డి, జి వెంకటేశ్వర్ రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బిజెపి

**పోటు రంగారావు పైన పెట్టిన దేశ ద్రోహం కేసు ఎత్తివేయాలి**



**సింగరేణి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేచే దుశ్చర్యలకు పాల్పడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశ ద్రోహం కేసు పెట్టి 22వ తేదీన కోర్టుకు హాజరు కావాలని ఎనఐఏ నోటీస్ జారీ చేయడం ప్రశ్నించే గొంతుకలను అణచటమేనన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, నిర్బంధ నిరంకుశ చేస్తుందని, ప్రజల హక్కులపై మాట్లాడే ప్రతిపక్షాలను ముఖ్యంగా వామపక్షాలపై కేసులు, జైళ్ల వంటిన్ నిర్భంధాలు పెడుతుందన్నారు. బిజెపి పాలనలో ప్రజా పక్షాన నిలుస్తున్న అభ్యుదయ వాదులు. కమ్యూనిస్టు, వామపక్ష నాయకులకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులు, పేదలకు అండగా ఉండే వారిని మావోయిస్టుల పేరుతో మట్టు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా పనిచేసే వామపక్ష కమ్యూనిస్టు నాయకులను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వేరి పడేస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటించటం సిగ్గుచేటన్నారు. కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. దానిలో భాగంగానే మాస్ లైన్ నేత పోటు రంగారావు పై అక్రమ కేసుపై నోటీసు ఇచ్చారని, దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, భానోత్ బన్సీలాల్, ముక్కా సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, మద్దెల నాగయ్య, కేశగాని రామ్మూర్తి, దాసరి మల్లయ్య, రవి, శోభన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మృగ్యమైన మావలంకర్ వారసత్వం

'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్, రెండవ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ తొలి చైర్మన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్లమెంటరీ సంస్థల పనితీరుపై గొప్ప ప్రభావాన్ని చూపారు. నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలు, పద్ధతులను రూపొందించడంలో వారు హుందాగా, నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. రాజ్యసభలో జనసంఘ్ కు ప్రాతినిధ్యం ఉండకపోయినా నేను అతిథుల గ్యాలరీల నుంచి అక్కడి చర్చలను తిలకించేవాడిని. ప్రశ్నోత్తరాల సమయం, వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్థాయీ సంఘాలు, సావధాన నోటీసులు, సభ్యుల హక్కులు మొదలైన వాటన్నింటి గురించి నేర్చుకునే అవకాశం నాకు వారి వల్లే లభించింది. ప్రతిపక్ష బెంచీల్లో కూర్చున్న హేమాహేమీలు కూడా అధికార పక్షం వైపు కూర్చున్న సభ్యులతో సమానంగా అనర్గళంగా మాట్లాడేవారు. ప్రతిపక్షాల హక్కులకు సంరక్షకుడుగా స్పీకర్ నిజాయితీతో వ్యవహరించేవారు. ఈ ఉత్తమ సంప్రదాయాల వల్లే భారత దేశ ప్రజాస్వామ్యం పరీక్షలకు తట్టుకుని నిలబడింది. అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది' -- ఈ మాటలు ఎవరివో కాదు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లాల్‌కృష్ణ ఆడ్వాణీవి. తన ఆత్మకథ 'నా దేశం నా జీవితం' లో ఒకప్పటి పార్లమెంటరీ ప్రమాణాల గురించి ఆడ్వాణీ వివరంగా రాశారు. ఏ ప్రమాణాలైనా వ్యక్తులు నిలబెడితేనే సుస్థిరంగా ఉంటాయి. వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం ప్రమాణాలను పణంగా పెడితే ఉదాహరణగా చెప్పుకోవడానికి ఏ ప్రమాణాలూ నిలువవు. సమాజంలో దిగజారుతున్న విలువలు పార్లమెంటరీ చర్చలను ప్రభావితం చేస్తే మన ప్రజాస్వామ్య పతనం ఎలా ఉంటుందో చెప్పేందుకు నేడు చట్టసభలు సాగుతున్న తీరే నిదర్శనం. 'మీరు మాకు మార్గనిర్దేశనం చేయండి, మేము దారి తప్పితే అవసరమైతే మాకు బుద్ధి చెప్పండి. మా ప్రవర్తనను సరిదిద్దండి' అని తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ లోక్‌సభ తొలి స్పీకర్ గణేశ్ వాసుదేవ్ మావలంకర్ ను అభ్యర్థించారు. ఎప్పుడైనా తీవ్ర విభేదాలు నెలకొన్నప్పుడు ప్రధాన మంత్రి, స్పీకర్, కార్యదర్శి కలసి కట్టుగా సంప్రదించుకుని సమస్యను పరిష్కరించేవారు. ఒక రోజు సభలోనే మావలంకర్, నెహ్రూ మధ్య వాగ్వివాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు రెండోసారి ప్రకటన చేయాలని నెహ్రూ సంకల్పించారు. అయితే అలా మాట్లాడడం నిబంధనల ప్రకారం కుదరదని మావలంకర్ స్పష్టం చేశారు. నెహ్రూ సరేనంటూ వెనక్కు తగ్గారు. ఆర్డినెన్స్ లను మావలంకర్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. అరుదైన పరిస్థితుల్లో మినహా ఆర్డినెన్సులు జారీ చేయవద్దని స్పష్టంగా చెప్పేవారు. ఈ విషయమై ప్రధానికి లేఖ రాసేవారు. న్యాయపరమైన సందేహం వస్తే స్వయంగా అటార్నీ జనరల్ ను సంప్రదించేవారు. స్పీకర్ న్యాయమూర్తిగా వ్యవహరించాలని మావలంకర్ చెప్పేవారు. నెహ్రూ కూడా మావలంకర్ కు సమున్నత గౌరవం ఇచ్చేవారు. పార్లమెంటరీ కమిటీల్లో తమ నిర్ణయాలను శల్యపరీక్ష చేస్తున్నారని అధికారులు నెహ్రూకు ఫిర్యాదు చేసినప్పుడు దాని గురించి మాట్లాడడం తన పరిధిలో లేదని, స్పీకర్ నే సంప్రదించమని సలహా ఇచ్చేవారు. అనేక విషయాలకు సంబంధించి మావలంకర్ రూపొందించిన నియమ నిబంధనలే ఇప్పటికీ ఉన్నాయి. 'పాలక, ప్రతిపక్షాల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చేస్తూ, సభను సమర్థంగా నిర్వహిస్తూ, ప్రజల ప్రయోజనాలను కాపాడిన సభాపతి జీవీ మావలంకర్ 'అని లోక్ సభ తొలి సెక్రటరీ జనరల్ ఎమ్ఎన్ కౌల్ అన్నారు. పార్లమెంటు ప్రభుత్వ అధికారాలకు లోబడి ఉండకూడదని స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించాలని నిర్ణయించిన మావలంకర్ గుజరాత్ నుంచి ఎన్నికైన సభ్యుడు కావడం గమనార్హం. మావలంకర్ మరణం తర్వాత స్పీకర్ అయిన అనంతశయనం అయ్యంగార్ కూడా అదే దారిలో నడిచారు. తిరుపతి సమీపంలోని తిరుచానూర్ లో వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అయ్యంగార్ లోక్ సభను నిష్పాక్షికంగా నడిపించేవారు. 'ఒక నియంత పాలనలో గానీ లేదా సంపూర్ణ రాచరిక పాలనలో గానీ పౌరుల జీవనానికి, స్వేచ్ఛకు ఎలాంటి రక్షణ ఉండదు. నియంత మంచివాడైతేనే ప్రజలు క్షేమంగా ఉంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో పాలకులు తమ వర్గాలకే అనుకూలంగా వ్యవహరిస్తూ చట్ట సభలో తక్కువ సంఖ్యలో ఉన్న వారిని అణిచివేసే ప్రమాదం ఉంది. ఈ ధోరణులను కఠినంగా నియంత్రిస్తూ తక్కువ సంఖ్యలో ఉన్న సభ్యుల ప్రయోజనాలను కాపాడగలిగిన వ్యక్తి సభాధ్యక్షుడు (స్పీకర్) మాత్రమే' అని అయ్యంగార్ ఒక సందర్భంలో స్పష్టం చేశారు. ఇంగ్లీషులో హిరేన్ ముఖర్జీ (సీపీఐ), హిందీలో అటల్ బిహారీ వాజపేయి( జనసంఘ్)ను మించిన వక్తలు లేరని ఆయన కొనియాడేవారు. సరైన సంఖ్యాబలం లేనందువల్ల ప్రతిపక్ష నాయకుడంటూ లేకపోయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులందరికీ అయ్యంగార్ ఎంతో గౌరవం ఇచ్చి వారు మాట్లాడేందుకు వీలు కల్పించేవారు. రెండవ లోక్ సభలో అధికార ప్రతిపక్ష సభ్యులందరూ ఏకగ్రీవంగా అయ్యంగారే మళ్లీ స్పీకర్ కావాలని ప్రతిపాదించారంటే ఆయన సంపాదించిన గౌరవం, నిలబెట్టిన ప్రమాణాలే కారణం. 1972లో తిరుపతి నుంచి ఒక దళిత క్రైస్తవ ఎమ్మెల్యేను నిలబెట్టినప్పుడు ఆయనను గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థన మేరకు అనంతశయనం అయ్యంగార్ రంగంలోకి దిగారు. 'విశిష్టాద్వైతంలోనే లౌకిక వాదం జీర్ణించుకుపోయింది' అంటూ ఆయన తనను ప్రశ్నించిన తన వర్గీయులకు జవాబు చెప్పి ఆ ఎమ్మెల్యేను గెలిపించారు. అయ్యంగార్ తర్వాత స్పీకర్ అయిన సర్దార్ హుకం సింగ్ తొలి సారి నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వం కంటే పార్లమెంట్ ఆధిక్యతే ఎక్కువ అని ప్రకటించారు. ఆయన తర్వాత స్పీకర్ అయిన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన రోజే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు అనుమతించారు. నాల్గవ లోక్‌సభ అనంతరం పార్లమెంటరీ ప్రమాణాల పతనం ప్రారంభమయింది. ఎమర్జెన్సీలో పార్లమెంటరీ కార్యకలాపాలను కనీవినీ ఎరుగని రీతిలో సెన్సార్ చేసినప్పటికీ ఉభయ సభల అధ్యక్షులు మౌనం పాటించారు. రెండు సార్లు లోక్ సభ స్పీకర్ గా ఉన్న జీఎస్ ధిల్లాన్‌ను ఇందిరాగాంధీ రాజీనామా చేయించి అదే రోజు షిప్పింగ్ మంత్రిగా నియమించారు. చట్టసభలకు ప్రభుత్వాలు లోబడి ఉండే విధంగా ఆయన రూలింగ్ లు ఇవ్వడమే అందుకు కారణం కావచ్చు. ఒక ప్రాంతీయ పార్టీ నుంచి మొదటి సారి స్పీకర్ పదవిని అధిష్ఠించిన బాలయోగి స్పీకర్ పదవి తటస్థతను ఎంతగా కాపాడారంటే ఆయన హయాంలోనే వాజపేయి ప్రభుత్వం కేవలం ఒక్క ఓటుతో పడిపోవడమే అందుకు నిదర్శనం. ఆ తర్వాత స్పీకర్ పదవిని నిర్వహించిన మహిళా నేతలు మీరాకుమార్, సుమిత్రా మహాజన్ హయాంలలో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు తలెత్తేవి. తెలంగాణ ఆందోళన మూలంగా మీరాకుమార్ పని కత్తిమీద సాములా మారితే నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత అధికార పార్టీకి, ప్రతిపక్షాలకూ మధ్య తలెత్తిన ఘర్షణాత్మక వైఖరి సుమిత్రా మహాజన్ ను ఇబ్బందుల్లో పడవేసేది. అప్పటినుంచీ ఈ ఘర్షణ మరింత తీవ్రతరం కావడం, సుమిత్ర తర్వాత స్పీకర్ అయిన ఓం బిర్లా కూడా తరచు నిస్సహాయ పరిస్థితుల నెదుర్కోవలసి వస్తోంది. గత ఆరేళ్లలో మన పార్లమెంటరీ వ్యవస్థ ప్రమాణాలు బాగా దిగజారిపోతూ వస్తోన్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనీయనందుకు ప్రతిపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. ఇది మన ప్రజాస్వామ్య దుస్థితికి పరాకాష్ఠ. సైనిక దళాల మాజీ ప్రధానాధికారి మనోజ్ ముకుంద్ నరవణే తన ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' లో గల్వాన్ ఘర్షణల గురించి రాసిన విషయాలపై చర్చించడానికి అనుమతించి ఉంటే, అందుకు ప్రభుత్వం సమాధానమిచ్చి ఉంటే ఏమి జరిగేది? ప్రజలకు వాస్తవాలను బేరీజు వేసుకునేందుకు అవకాశం లభించేది. అలా కాకుండా అడ్డుకున్నందుకు ప్రతిపక్షాలు పార్లమెంట్‌ను స్తంభింపచేశాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై పూర్తి స్థాయి చర్చ జరగకుండానే, లోక్‌సభలో ప్రధానమంత్రి మాట్లాడకుండానే పార్లమెంట్ సమావేశాలు నీరు కారిపోయే పరిస్థితి ఏర్పడింది. పైగా మోదీపై మహిళా ఎంపీలు దాడి చేయబోతున్నారని తనకు తెలిసిందని స్పీకర్ స్వయంగా చెప్పడం ఒక విచిత్ర పరిణామం. నిజానికి ఈ మొత్తం పరిస్థితికి ప్రభుత్వ, ప్రతిపక్షాలు పట్టువిడుపులతో వ్యవహరించకపోవడం, పార్లమెంట్‌ను తమ రాజకీయ క్రీడకు ఉపయోగించుకోవడమే కారణం. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఒకరికి మరొకరిపై పూర్తిగా గౌరవం లోపించిన ఈ పరిస్థితుల్లో స్పీకర్ నిష్పాక్షికంగా ఉంటారని, రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తారని ఎవరూ అనుకోరు. తద్వారా స్పీకర్ కూడా గౌరవం కోల్పోవడం స్పష్టంగా కనిపిస్తోంది. 'స్పీకర్ మొత్తం సభకు ప్రాతినిధ్యం వహిస్తారు. సభ గౌరవాన్నీ, స్వేచ్ఛనూ ప్రతిఫలించేది స్పీకరే. సభ అంటే దేశం కనుక స్పీకర్ దేశంలో స్వేచ్ఛకు చిహ్నంగా ఉంటారు. కనుక ఆ పదవి గౌరవప్రదమైనది. ఈ స్థానంలో అత్యుత్తమ సామర్థ్యం, నిష్పాక్షికత గల వ్యక్తులు బాధ్యతలు నిర్వర్తించాలి' అని నెహ్రూ అన్నారు. కానీ అప్పటి రోజులకూ, ఇప్పటి రోజులకూ పోల్చడం సాధ్యం కాదు. నాడు అధికారంలో ఉన్న వారు స్వయంగా ప్రమాణాలను నిర్దేశించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని భావించేవారు. వికసిత్ భారత్ కోసం దేశం తహతహలాడుతున్న ఈ సమయంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రమాణాలను కూడా ఫలానా తేదీ లోపు కాపాడాలనే విషయమై నేతలు తమలో తాము చర్చించుకోవడం అవసరం.

# ప్రవాసుల ప్రాణాలను హరిస్తున్న మనో రుగ్మతలు

ఆశల ఆరాటంలో జీవనపోరాటం విషాదాంతమవడం ఎంత బాధాకరం! దురదృష్టవంతులు అయిన కొంతమంది ప్రవాస భారతీయుల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. కన్నవారికి, కట్టుకున్నవారికి దూరంగా ఉండే ప్రవాసుల జీవితాలు యాంత్రికంగా సాగిపోతుంటాయి. అనురాగాలు, ఆప్యాయతలు కరువై ఎంతో మంది ప్రవాసులు మానసిక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. పట్టుమని మూడు పదుల వయసు కూడా లేని యువకులు కన్న ఊరులో ఇల్లు, ఇంకా కొద్దిపాటి ఆస్తులు సమకూర్చుకునేందుకై అష్టకష్టాలు పడి ఈ సుదూర సీమలకు వచ్చి బతుకు పోరులో అలసిపోతున్న తీరును చూస్తే జాలి కలుగుతోంది. రేయింబవళ్ల రెక్కల కష్టం తరువాత నెలాఖరులో ఆదాయ వ్యయాల లెక్కలు చూసుకుంటూ నైరాశ్యంలోకి జారిపోతున్నారు. ఇది వారి మానసిక సమతుల్యతను దెబ్బతీసి శారీరక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. సామాజిక మాధ్యమాలలో-- సంఘ జీవన పోకడలపై వ్యాఖ్యానాలు, విమర్శలు చేయడంలో వీరు చలాకీగా ఉంటారు. అయితే స్వీయ కుటుంబ పరిస్థితులపై తమ అంతరంగంలోని ఆవేదనను ఎవరికీ చెప్పుకోలేక మానసికంగా నలిగిపోతున్న ప్రవాసులు తక్కువ మందేమీ కాదు. అంతులేని ఆ మనోవ్యథల భారంతో కొంతమంది జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి. అవి సహజ మరణాలే, అయితే హైపర్ టెన్షన్‌తో సంభవిస్తున్న విషాదాలవి. గల్ఫ్ దేశాలలో ఉద్యోగులు, కార్మికులుగా ఉన్న వారిలో సంభవిస్తున్న ఇటువంటి సహజ మరణాల సంఖ్య ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగిపోయింది. గాడి తప్పుతున్న మానసిక ఆరోగ్య పరిస్థితులకు అవి అద్దం పడుతున్నాయి. ఆర్థిక సమస్యలు ఉన్న వారు సరే, జీవన పరిస్థితులు సవ్యంగా ఉన్న వారు సైతం మానసిక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడడమే దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఇరవై నాలుగు సంవత్సరాల వరికుప్పల రాకేశ్ ఇటీవల దుబాయిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక అసమానతల భారతంలో సగటు మనిషి జీవన పోరాటానికి ఈ దురదృష్టకర యువకుడు ఒక ప్రతీక. రాకేశ్ బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు. తన కుటుంబ భవిష్యత్తు కొరకు గల్ఫ్‌కు వచ్చాడు. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని వీర్నపల్లి అనే ఒక చిన్న గ్రామంలో తను నివసించడానికి రెండు గదుల సొంత ఇంటి నిర్మాణం మాత్రమే అతడి లక్ష్యం. ఆ లక్ష్యంతో ఎడారి దేశానికి వచ్చిన రాకేశ్, ఆశించిన స్థాయిలో సంపాదించలేకపోయాడు. సెలవు రోజు రాత్రి మిత్రులతో కలిసి ఉల్లాసంగా గడిపాడు. మిత్రులు అందరూ వెళ్ళిన తర్వాత తన పరిస్థితిపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి మృతదేహం ఇంకా దుబాయిలోనే ఉంది. మారుమూల గ్రామంలో సొంత భూమిలో రెండు గదుల చిన్న ఇల్లు కట్టుకోవడానికి ఆ యువకుడు గల్ఫ్ బాటను ఎంచుకున్నా మనోరథంలో సఫలీకృతం కాలేక ప్రాణాలు పగొట్టుకున్నాడు. అతనే కాదు, కామారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ యాసిన్ అనే 28 ఏళ్ళ యువ ఇంజనీర్ సమస్యల సుడిగుండం నుంచి బయటపడేందుకు మార్గం కనిపించక, మక్కా పుణ్యక్షేత్రంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన తరువాత లభించగా ఇంకా సౌదీలోనే ఉన్నది. ఇలాగే, బంధుమిత్రులు చాలా మంది ఉన్నా తన బాధలను ఎవరికీ చెప్పుకోలేకపోయిన హైదరాబాద్ మహిళ హుమేరా అఫ్రీన్ తన ముగ్గురు పసిపిల్లలను చంపి, తాను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించి విఫలమయింది. ఆత్మహత్యాయత్నం చట్ట విరుద్ధం కావడంతో ఆమె ప్రస్తుతం జైలులో ఉంది. ఆర్థికంగానే కాకుండా, ఇతరత్రా అంతా సవ్యంగా ఉన్నప్పటికీ హైదరాబాద్ నగర శివారులో ఇటీవల ఒక గల్ఫ్ ప్రవాసుడి భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడడం సమాజానికి అనేక సవాళ్ళు విసిరింది. మానసిక సమస్యలతో సంభవిస్తున్న విషాద మరణాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. భారత జనాభాలో 15 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఆర్థిక అసమానతలు ఆ రుగ్మతలకు ప్రధాన కారణమని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయి. కన్న ఊరు, మాతృదేశం దాటిన తరువాత ఆ మనోరుగ్మతలు ఎడారి ఏకాంతంలో మరింతగా పెచ్చరిల్లుతున్నాయి. మనిషి స్మార్ట్ ఫోన్‌తో తనకు తాను ఎంతగా మమేకమైనా, మానసిక శాంతి కొరవడిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఒక కాకి చనిపోతే ఎన్నో కాకులు అక్కడికి చేరి గట్టిగా అరుస్తాయి.

# భయంతో నడిచిన బీఆర్ఎస్ పాలన !

'ఫోన్ ట్యాపింగ్' ఆరోపణలు నిజమైతే, బీఆర్ఎస్ పాలనలో పౌరుడు ఒక స్వేచ్ఛాయుత వ్యక్తిగా కాదు, ఒక అనుమానితుడిగా జీవించినట్టే! ఇదే పోలీస్ స్టేట్ మొదటి లక్షణం. ఇక్కడ "గోప్యత" అన్నది కేవలం ఫోన్ కాల్స్‌కు సంబంధించిన విషయం కాదు; వ్యక్తి ఆత్మ గౌరవానికీ, నిర్భయంగా మాట్లాడే స్వేచ్ఛకూ సంబంధించిన విషయం. తెలంగాణ రాజకీయ చరిత్రలో బీఆర్ఎస్ పాలన 'బలమైన ప్రభుత్వం'గా కాదు, 'భయంతో నడిచిన పాలన'గా గుర్తుకొచ్చే పరిస్థితి ఏర్పడింది. రాజకీయంగా ఇది కేసీఆర్ పాలనా శైలిని బహిర్గతం చేస్తుంది. ఆయన పాలన వ్యవస్థలపై కాదు, వ్యక్తులపై ఆధారపడి సాగింది. పోలీస్, ఇంటెలిజెన్స్, టెలికాం తదితర వ్యవస్థలన్నీ ఒకే శక్తి కేంద్రానికి లోబడి పనిచేశాయన్న ఆరోపణలు బీఆర్ఎస్‌ను ఒక పార్టీలా గాక, ఒక నెట్‌వర్క్ ఆఫ్ పవర్‌లా చూపిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌లో రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు, టెక్నాలజీ మధ్యవర్తులు ఒకే లక్ష్యానికి పనిచేశారా అన్నదే అసలు దర్యాప్తు ప్రశ్న. ఈ కేసులో అత్యంత కీలకమైనది డిజిటల్ ఫోరెన్సిక్ ఆధారాలు. ఫోన్ ట్యాపింగ్ నేరం "ఆదేశం ఇచ్చారా లేదా?" అనే రాజకీయ ప్రశ్న కాదు; "ఎవరి ఐపీ అడ్రస్ నుంచి?" "ఏ సర్వర్ ద్వారా?" "ఏ టెలికాం గేట్‌వేలో?" అనే శాస్త్రీయ ప్రశ్న. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిని మీడియా ట్రయల్‌గా కాకుండా, డేటా ట్రయల్‌గా తీసుకెళ్తోంది. ఇది కాంగ్రెస్ పాలనలో చట్టం పైనే రాజకీయాలు ఉంటాయన్న సంకేతం. బీఆర్ఎస్ దీనిని 'రాజకీయ వేధింపులు' అని వాదిస్తున్నా, ఒక నిజం మారదు, రాజకీయ వేధింపులకు డిజిటల్ లాగ్స్ ఉండవు. నేరాలకు ఉంటాయి. ఆ లాగ్స్ ఎక్కడున్నాయి? ఎవరు తుడిచేశారు? ఎందుకు తుడిచేశారు? ఈ మూడు ప్రశ్నలే కేసీఆర్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించవచ్చు. ఇక్కడ మరో కీలక కోణం ఉంది: అది మీడియా స్వేచ్ఛ. జర్నలిస్టుల కాల్స్ ట్యాప్ చేయడం అంటే, అది వార్తలను కాదు, నిజాన్ని ట్యాప్ చేయడమే. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రమాదకరమైన చర్య. ఎందుకంటే మీడియా భయపడే దేశంలో ప్రజలు పూర్తి అంధకారంలో ఉంటారు. తెలంగాణలో ఒక దశలో మీడియా మౌనంగా మారిందంటే, దానికి ఈ నిఘా సంస్కృతీ కారణమే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కేసును ముందుకు తీసుకెళ్తుండటంతో ఒక కొత్త రాజకీయ ప్రమాణం ఏర్పడుతున్నది: గత పాలకులు కూడా చట్టానికి లోబడి ఉంటారు. ఇది కాంగ్రెస్‌కు ఒక నైతిక మూలధనం. ప్రతీకారం



# పులిని బతకనివ్వండి!



రక్తం మరిగిన పులి.. క్రూరంగా ప్రవర్తిస్తున్న పులి.. మనుషుల వెంట పడుతున్న పులి.. పశువులను చంపుతున్న పులి.. ప్రమాదకారిగా మారిన పులి... ఇలా రకరకాల పదాలు మనకీమధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్నాయి. ఈ పదాల వెనక ఎంత వాస్తవం ఉంది? ఒక కుక్కను చంపాలనుకున్నప్పుడు దాన్ని పిచ్చిదని ముద్ర వేస్తే చంపడం సులభమవుతుంది. పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైందనిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలకపోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్లు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది... పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో-- అడవులు నరకవద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే! మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తలదాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు. ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే! ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి- చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పులి ఠీవికి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

# అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ. జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది)లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక--నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తనకుతాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు. ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు. మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది. కనుకనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసోంను సందర్శించిన ప్రతిసారీ 'అక్రమ చొరబాటుదారుల' గురించి ఆ రాష్ట్ర ప్రజలను హెచ్చరిస్తూ ఉంటారు. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద కాపలా ఉండేది కేంద్ర బలగాలే అన్న వాస్తవాన్ని బీజేపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తారు. లౌకికవాద రాజకీయ నాయకులు సైతం మెజారిటీవాద రాజకీయాల ప్రాబల్యానికి తలొగ్గక తప్పలేదు.

# సింథటిక్ పామాయిల్‌తో ఆధ్యాత్మిక దాడి!



దేశవ్యాప్తంగా కోట్లాది హిందువుల విశ్వాసానికి చిహ్నమైన తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ భక్తుల నమ్మకాలపై, వైసీపీ పాలనలో వ్యవస్థీకృతంగా దాడి చేశారు. ఆ దోపిడీ విలువ రూ.250 కోట్లు అని సీబీఐ తేల్చింది. ఇది కేవలం ఆర్థిక అవినీతి మాత్రమే కాదు, లడ్డూపై ఆధ్యాత్మిక దాడి. భక్తులు శ్రీవారి ఆశీర్వాదంగా భావించే లడ్డూలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి స్థానంలో పామాయిల్, పారిశ్రామిక రసాయన మిశ్రమాలతో భక్తులను వంచించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై ఈ దాడులు ఏమరుపాటున జరిగినవి కావు. నాలుగు సంవత్సరాల పాటు అప్పటి దేవస్థానం ఈవో, చైర్మన్లకు పూర్తిగా తెలిసే జరిగాయి. జూన్ 2024లో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లడ్డూ నాణ్యతపై గత నాలుగేళ్లుగా పేరు కుపోయిన ఫిర్యాదులను పరిష్క రించడానికి గుజరాత్‌లోని ఆనంద్ లో ఉన్న నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ద్వారా పరీక్షలను నిర్వహించాలని ఆదేశించింది. సేకరించిన నమూనాల ఆధారంగా ఎన్డీడీబీ- సీఏఎల్ఎఫ్ లేబొరేటరీ ఇచ్చిన నివేదిక దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతిని కలిగించింది. స్వచ్ఛతకు కీలక ప్రమాణమైన 'ఎస్-వాల్యూస్'లో భారీ వ్యత్యాసాలు వచ్చాయి. స్వచ్ఛమైన పాల కొవ్వులో ఈ 'ఎస్' విలువ 98.05 నుంచి 104.32 పరిధిలో ఉండాలి, అయితే ఎన్డీడీబీకి టీటీడీ పంపించిన నమూనాలలో ఇది 19.72గా మాత్రమే ఉంది. ఎన్డీడీబీ విశ్లేషణలో, పాలలో ఉండే కొవ్వు కాకుండా, ఇతర కొవ్వు పదార్థాలు కలిశాయని, నెయ్యిలో జంతువుల కొవ్వు అంటే బీఫ్ టాలో (ఎద్దు కొవ్వు), లార్డ్ (పంది కొవ్వు), చేప నూనెతో పాటు సోయాబీన్, సన్‌ఫ్లవర్, పత్తిగింజల నూనె వంటి కూరగాయల నూనెలు ఉండవచ్చని ప్రాథమికంగా సూచించింది. దేశవ్యాప్తంగా వచ్చిన నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 2024లో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. దీనిపై వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లారు. కోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తూ, ఆంధ్రప్రదేశ్ పోలీసులతో పాటుగా, సీబీఐ అధికారులతో కూడిన స్వతంత్ర విచారణకు ఆదేశించింది. ఈ సిట్ విచారణ ప్రారంభంలోనే అసలు నాలుగేళ్ల పాటు లడ్డూ తయారీలో వాడింది నెయ్యే కాదు, 'నెయ్యి' అనే పామాయిల్ కాక్టెయిల్ కెమికల్ మిశ్రమం అనే దిగ్భ్రాంతి కరమైన వాస్తవం బయటపడింది. సిట్ తన విచారణలో భాగంగా తిరిగి మరోసారి గుజరాత్ ఎన్డీడీబీతో పాటు హర్యానాకు చెందిన ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐకి కూడా నెయ్యి శాంపిల్స్ పంపించి పరిశోధన చేయించింది. దీంతో ఆధ్యాత్మిక అరాచకాలన్నీ బయట పడ్డాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన బోర్డు కనుసన్నలలోనే ఉత్తర భారతానికి చెందిన కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చి దేవస్థానం కొనుగోలు చేసిన నెయ్యి, అసలు నెయ్యే కాదని, అది రసాయనికంగా రూపొందించిన ఒక సింథటిక్ ఉత్పత్తి అని సిట్ నిర్ధారించింది. ఆవు నెయ్యి లక్షణాలను అనుకరించడానికి సరఫరాదారులు నెయ్యికి సహజంగా ఉండే మెరిసే రంగును అద్దడానికి బీటా-కెరోటిన్ అనే కెమికల్‌ను, నెయ్యి స్వచ్ఛత పరీక్షలలో పట్టుబడకుండా తప్పించుకోవడానికి ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్స్ అనే రసాయనాన్ని, కొవ్వు లాగా చూపించడానికి కొరియా దేశం నుంచి దిగుమతి చేసుకున్న మోనోగ్లిజరైడ్లను వాడారు. ఇంకా లాక్టిక్ యాసిడ్, శానిటేషన్ కెమికల్స్‌లో వాడే లంగర్ అనే యాసిడ్ తదితరాలను వాడి, అది నెయ్యి అని భ్రమింపజేశారు. సిట్ తన దర్యాప్తులో భాగంగా రెండు సంస్థల ప్రయోగశాలల నుంచి పొందిన నివేదికల ప్రకారం- అప్పటికే ఒకసారి పరీక్ష చేసి జంతు కొవ్వు ఉన్నదని చెప్పిన ఎన్డీడీబీ-కాఫ్ ల్యాబ్ తన రెండో నివేదికలో- ఆ నెయ్యి, పామాయిల్, పామ్ స్టియరిన్, పామ్ కెర్నల్ నూనెల మిశ్రమమని, అందులో పాల కొవ్వు దాదాపు లేదని సూచించింది. అయితే కొలెస్ట్రాల్ లేకపోవడం వల్ల జంతువుల కొవ్వు ఉండే అవకాశం 'చాలా తక్కువ' అని, మోనోగ్లిజరైడ్లలో పది శాతం కంటే తక్కువ ఉన్న జంతువుల కొవ్వును లెక్కించడం సాధ్యం కాదని పేర్కొంది. ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐ మాత్రం జంతువుల కొవ్వును పరీక్షించడానికి పీసీఆర్- ఆధారిత పద్ధతిని ఉపయోగించామని, పరీక్షించిన నాలుగు నమూనాలలో లార్డ్ (పంది కొవ్వు) కనిపించలేదని నివేదించింది. అయితే, ఇటువంటి విశ్లేషణ చేయడం తమకు ఇదే మొదటిసారి అని ఎన్డీఆర్ఐ తన నివేదికలో ఒప్పుకుంది. అంతే కాకుండా, రెండు సంస్థలు కూడా కనుగొన్న మోనోగ్లిజరైడ్లు మొక్కల కొవ్వు నుంచి వచ్చాయా లేదా జంతువుల నుంచి వచ్చాయా అనే విషయాన్ని సిట్ పేర్కొనలేదు. పామాయిల్ కెమికల్ మిశ్రమాలను నెయ్యి బదులు వాడడం, ఏదో ప్రమాదవశాత్తు జరిగింది కాదని, సరఫరాదారులను మార్చి, ఉద్దేశపూర్వకంగా లడ్డూ నాణ్యతను నీరుగార్చారని సిట్ వెల్లడించింది. లడ్డూల నాణ్యత మీద భక్తుల ఫిర్యాదులు ఎక్కువైపోగా 2022 మే నెలలో, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మైసూర్‌కు నెయ్యి నమూనాలను పంపింది. ఆ సంస్థ పరీక్షించి ఆ నెయ్యిలో పాలకు సంబంధించి కాకుండా ఇంకేవో కొవ్వు పదార్థాలు కనుగొన్నామని, కూరగాయల నూనె కల్తీకి కొండగుర్తు అయిన 'బీటా-సిటోస్టెరోల్' ఉండటాన్ని గుర్తించామని, హానికరమైన పదార్థాలు మిశ్రమంగా ఉన్నాయని తొలి నివేదిక ఇచ్చింది. అయినా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు పట్టించుకోకుండా ఆ కంపెనీలకే అదనపు సరఫరా ఆర్డర్లు కొనసాగించారు. తిరుమల పవిత్రతను పునరుద్ధరించే పోరాటం ఇప్పుడు కేవలం పరిపాలనాపరమైన విషయం మాత్రమే కాదు, అది ఒక ఆధ్యాత్మిక పునరుద్ధరణ మిషన్.



## రాజ్ ప్రేమలో సాంత్వన

నాగచైతన్యతో విడాకుల అనంతరం దాదాపు నాలుగేళ్ల పాటు సమంత జీవితం అనేక ఒడిదుడుకులతో సాగింది. ముఖ్యంగా అరుదైన మయోసైటిస్ వ్యాధి బారిన పడటం అశనిపాతంలా మారింది. అయితే ఈ కష్టాలన్నింటిని ధైర్యంగా ఎదుర్కొంది సమంత. మిత్రులు, శ్రేయోభిలాషుల అండతో తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చింది. గత ఏడాది దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో రెండో వివాహం తర్వాత నూతనోత్తేజంతో కనిపిస్తున్నది సమంత. ఈ నేపథ్యంలో విడాకుల అనంతరం తన మానసిక పరిస్థితి గురించి, రాజ్ నిడిమోరుతో రెండో పెళ్లి తర్వాత పొందిన సాంత్వన గురించి సమంత సోషల్‌మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది. 'విడాకుల అనంతరం ఒక్కసారిగా జీవితమంతా శూన్యంలా అనిపించింది. ఇకముందు ఒకరిపై ఆధారపడి జీవితాన్ని కొనసాగించొద్దనే నిర్ణయానికొచ్చాను. కానీ విధి మరోలా తలచింది. రాజ్‌తో స్నేహం, అతను పంచిన ప్రేమాభిమానాలు నాకు కొత్త జీవితాన్ని పరిచయం చేశాయి. అతని సాంగత్యంలో ఇప్పుడు మరింత ఉన్నతమైన వ్యక్తిగా పరివర్తన చెందాను' అని చెప్పుకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. సమంత తెలుగులో నటిస్తూ నిర్మించిన 'మా ఇంటి బంగారం' మే 15న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే.

## శ్రీలీలని పలకరిస్తున్న వరుస ఫ్లాపులు..

### అయిన కూడా ఏకంగా స్టార్ హీరో సరసన ఛాన్స్?



సౌత్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్లలో అచ్చ తెలుగమ్మాయిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఎనర్జీ, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ఆమె మంచి గుర్తింపు సంపాదించింది. రవితేజతో చేసిన ధమాకా ద్వారా తెలుగులో తొలి భారీ హిట్ అందుకున్న ఈ బ్యూటీ, హిట్లు--ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా ఛాన్సులు దక్కించుకుంటూ బిజీగా మారింది. తన టాలెంట్‌తో నిర్మాతల దృష్టిని ఆకర్షిస్తూ కమర్షియల్ సినిమాల్లో ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించిన శ్రీలీల, మాస్ ఎంటర్‌టైనర్ల నుంచి లవ్ స్టోరీల వరకు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను విస్తరించుకుంటోంది. ఇదే సమయంలో కోలీవుడ్‌పైనా దృష్టి సారించింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన పరాశక్తి చిత్రంతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, అక్కడ కూడా అవకాశాలు అందుకుంటోంది. ఇక తాజాగా ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియాసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఐ55' (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వండ్ బార్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో సాయి పల్లవి కూడా కీలక పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా ద్వారా కోలీవుడ్‌లో తన స్థానం మరింత బలపరచుకోవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తోంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యే అవకాశముందని టాక్ నడుస్తోంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత రేసింగ్‌పై దృష్టి పెట్టిన అజిత్, అదే చిత్ర దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తో మరోసారి చేతులు కలపబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో అజిత్‌కు సమానంగా బలమైన మహిళా పాత్ర ఉండేలా కథను డిజైన్ చేస్తున్నారని కోలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ పాత్ర కోసం శ్రీలీల పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ కాంబినేషన్ కుదిరితే, శ్రీలీల కెరీర్‌లో ఇది కీలక మైలురాయిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ సోషల్ మీడియాలో అజిత్-శ్రీలీల కాంబినేషన్‌పై చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## బాఫ్టాలో 'బూంగ్' సంచలనం

### మణిపురి సినిమాకు దక్కిన అరుదైన గౌరవం




ప్రపంచ సినీ వేదికపై భారతీయ సినిమాకు అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టీవీ ఆర్ట్స్‌లో (బాఫ్టా) మణిపురి చిత్రం 'బూంగ్' పురస్కారాన్ని గెలుచుకుంది. బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ కేటగిరీలో ఈ చిత్రాన్ని ఎంపిక చేశారు. ఈ విభాగంలో పురస్కారాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా 'బూంగ్' చరిత్ర సృష్టించింది. లక్ష్మీ ప్రియా దేవి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫర్హాన్ అక్తర్ నిర్మించారు. గుగున్ కిప్జెన్, బాలా హిజమ్ నిగ్తోజమ్, అన్గామ్ సనామాటుమ్ కీలక పాత్రల్ని పోషించారు. మణిపూర్ జాతుల సంఘర్షణ, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో బూంగ్ అనే బాలుడు తన కుటుంబాన్ని కలపడానికి చేసే ప్రయత్నం నేపథ్యంలో మానవీయ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల చిత్రాలను అధిగమించి 'బూంగ్' అవార్డును కైవసం చేసుకుంది. బూంగ్ 'బాఫ్టా' అవార్డును గెలుచుకోవడం పట్ల ప్రధాని నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది భారతీయ సృజనాత్మక కౌశలానికి దక్కిన గొప్ప గౌరవమని ఎక్స్ వేదికగా ఆయన చిత్రబృందాన్ని అభినందించారు.

## 'బ్లడీ రోమియో'తో రొమాన్స్?

ఒక్క భారీ హిట్ చాలు కథానాయికల జాతకం మారిపోవడానికి. బాలీవుడ్ హీరోయిన్ త్రిప్తి డిమ్రి విషయంలో అదే జరిగింది. 'యానిమల్' సినిమాతో ఈ భామ యువతరంలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. అంతకుముందు ఈ సొగసరి హిందీలో ఐదు చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపు రాలేదు. 'యానిమల్'తో ఒక్కసారిగా అగ్ర కథానాయికల జాబితాలో చేరిపోయింది. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రం ద్వారా ఈ భామ తెలుగులో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం త్రిప్తి డిమ్రి తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు తెలిసింది. నాని కథానాయకుడిగా సుజిత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' పేరుతో ఓ చిత్రం తెరకెక్కబోతున్నది. ఇందులో త్రిప్తి డిమ్రిని కథానాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించిందని, త్వరలో అధికారిక ప్రకటన ఉంటుందని చెబుతున్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103